


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శుక్రవారం 25 ఏప్రిల్ 2025 : పేజీలు 8





# ఏదీ..ఫుడ్ సేఫ్టీ?

- తింటే.. రోగాలు కొనితెచ్చుకున్నట్టే..
- బయట ఫుడ్ తినేందుకు జంకుతున్న జనం
- రోజుల తరబడి ఫ్రిజ్‌లో మాంసం, చికెన్ నిల్వలు
- కుళ్లిన చికెన్‌తో ఘుమఘుమల బిర్యానీలు తయారీ
- క్వాలిటీ లేని నూనెలు..
- పట్టించుకోని అధికారులు
- బాధ్యతలు మరచిన ఫుడ్ సేఫ్టీ అధికారులు
- నిల్వ ఆహారం తిని ఫుడ్ పాయిజన్‌తో ఆస్పత్రి పాలు

కడప బ్యూరో – మేజర్‌న్యూస్

ఆహార ప్రియులకు, బిర్యానీ లవర్స్‌కు అలర్ట్. వారం మొత్తం కష్టపడి వీకెండ్ లో ఫ్యామిలీతో కలిసి ఏదైనా రెస్టారెంట్లు, హోటళ్లకు వెళ్లి తింటున్నారా?.. పేరొందిన రెస్టారెంట్ క వెళ్లి డ్రీమ్ లైటింగ్ లో కూర్చొని వేడి వేడి బిర్యాని, దానికి తగ్గట్టుగా చికెన్ లాలిపప్స్.. చికెన్ 65, చికెన్ కబాబ్స్ తింటున్నారా? అయితే జాగ్రత్త.. మీరు తీసుకునే ఆహారం విషం లాంటిదే అని నమ్మక తప్పదు.. మీరు లొట్టలేసుకుంటూ లాగించే ఆహార పదార్థాలు వారాల కొద్దీ నిల్వ ఉంచి మీకు పెడుతున్నారంటే నమ్మక తప్పదు. ప్రస్తుతం చాలా మందిలో తమ ఇంటికి ఫ్రెండ్స్, బందువులు వచ్చినప్పుడు రొటీన్ కు భిన్నగా ఫేమస్ రెస్టారెంట్లు, హోటళ్ల వైపు మొగ్గు చూపుతుంటాం. ఎందుకంటే పది రూపాయలు ఎక్కువైనా సరే ఫుడ్ రుచితో పాటు శుభ్రత, నాణ్యతా ప్రమాణాలు కూడా పాటిస్తారని. అందులో తింటే ఆరోగ్యానికి పెద్దగా ప్రమాదం ఉండదన్న గట్టి నమ్మకం. కానీ.. నాణ్యతలేని మసాలాలు.. ఫౌల్ట్రీ ఫారాల్లో చచ్చిన కోళ్లని తెచ్చి వాటితో బిర్యానీ వండి మనకు వడ్డిస్తున్నారు. కొవ్వు నూనెలు, డాల్డా కలిపిన నెయ్యి, పత్తిగింజల నూనెను చాలా హోటళ్లలో ఉపయోగిస్తున్నట్లు సమాచారం. కడప జిల్లాలో ఈ తరహా హోటల్ ఫుడ్ తిని అనారోగ్యాల భారిన పడిన సంఘటనలు ఉన్నాయి. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్పా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. దీంతో హోటల్ నిర్వాహకులు ఆడిందే ఆట.. పాడిందే పాటగా... వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది.



2లో

ఎంఎస్ఎంఈ లతోనే..

# సాధికారత సాధ్యం!

రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్



- ఎంఎస్ఎంఈ, సెర్ప్ కార్యకలాపాలపై జిల్లాస్థాయి సమీక్ష
- హాజరైన కడప, కమలాపురం, జమ్మలమడుగు ఎమ్మెల్యేలు
- కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్ పరిశీలన..

కడప బ్యూరో – మేజర్ న్యూస్

సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)ల సాధికారతతోనే.. రాష్ట్ర సామాజిక, ఆర్థిక పరిపుష్టి సాధ్యం అవుతుందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ ఎస్ హాలులో.. జిల్లాలో ఎంఎస్ఎంఈ, సెర్ప్ కార్యకలాపాలపై.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, రాష్ట్ర ప్రభుత్వ విప్ లు, కడప, జమ్మలమడుగు ఎమ్మెల్యేలు ఆర్. మాధవి రెడ్డి, సీ.ఆదినారాయణ రెడ్డి, జేసి అదితిసింగ్ లతో కలిసి రాష్ట్ర ఎంఎస్ఎంఈలపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా.. రాష్ట్ర మంత్రి కొండపల్లి ..మిగతా 2పేజీలో



తప్పును, తప్పు అని

# చెప్పడం తప్పా..!



ఎమ్మెల్యే ఆదినా రాయణ రెడ్డి

**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** పాకిస్థాన్ పైన తీవ్రమైన చర్య ఉంటుందని, ప్రపంచం మొత్తం మనకు మద్దతు ఇస్తోందని, గురువారం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ఆదినా రాయణ రెడ్డి అన్నారు. ఆర్టికల్ 370 రద్దు అయినప్పటి నుంచి మూడు కోట్లకు పైగా కాశ్మీర్‌లో పర్యాటకులు సందర్శించారన్నారు. అమరావతి, పోలవరం, విశాఖ రైల్వే జోన్, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ వంటి వాటికి భాజాపా పూర్తి మద్దతు ఇస్తోంది. 22 కోట్ల జనాభా ఉన్న పాకిస్థాన్ అంత ఉంటే 140 కోట్లు ఉన్న మనం ఏంటో మన యంత్రాంగం, ఆర్మీ శక్తి, ప్రధాని మోడీ అంటే ఏందో పాకిస్థాన్‌కు తెలుస్తుందని హెచ్చరించారు. జమ్మలమడుగు నియోజకవర్గం తరుపున మిలటరీకి పెద్దమొత్తంలో ఆర్థికంగా సహాయం అందింజబోతున్నామని,అత్యంత త్వర లోనే సూపర్ సిక్స్ పథకాలు అమలౌతాయని, పాఠశాలలో పునః ప్రారంభించే సమయానికి తల్లి వందనం పూర్తిగా అమలు అవుతుందన్నారు.కొన్ని పత్రికలు ఆఫ్ ది రికార్డ్ అంటూ బాబాయ్ అబ్బాయ్ అంటూ అసత్య కథనాలు ప్రచురించి ప్రజల్లోకి తప్పుడు సందేశం ఇస్తున్నాయని వారికి సవాల్ విసురుతున్నా ఆఫ్‌దిరికార్డ్ కాదు ఆన్ రికార్డ్ చర్చకు రావాలన్నారు.భాజపా జగన్ వెంట్రుక ఏమీ పీకలేదు ఏకంగా గుండు కొట్టి రాజకీయాల నుంచి లేకుండా చేస్తాం వైసీపీకి వేరుపురుగు పట్టిందని త్వరలోనే కూలిపోతుందని జోష్యం చెప్పారు.దేశంలోని మిగతా 3పేజీలో

బ్రహ్మంగారి పంచామృతాభిషేకం

# మహాపూజ


పూజా కార్యక్రమంలో పాల్గొన్న మఠాధిపతులు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారి మాల దీక్ష పరులు అందరూ కలిసి జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి పంచామృత అభిషేకం పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ..మిగతా 2పేజీలో

ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశాలకు

# నోటిఫికేషన్ జారీ




- ఏప్రిల్ 27 నుంచి మే20 వరకు దరఖాస్తులకు అవకాశం
- ఎంపికైన అభ్యర్థుల జాబితా జూన్‌లో విడుదల
- జూలై లో తరగతులు ప్రారంభం

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) పరిధిలోని నూజివీడు, ఇడుపులపాయ, శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీల్లో ఆరేళ్ల సమీకృత బీటెక్ ఇంజినీరింగ్ కోర్సులో 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైంది. ఈ వివరాలను వర్సిటీ వైస్ చాన్స్ లర్ ఆచార్య విజయ్ కుమార్ గురువారం వెల్లడించారు. ఈ నెల27 న ఉదయం 11 గం టల నుంచి మే 20 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. వర్సిటీ వెబ్సైట్లో గానీ, ఏపీ ఆన్లైన్ కేంద్రాల ద్వారా గాని దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల జాబితాను జూన్ నెలలో విడుదల చేస్తామని, జూలై మూడో వారంలో ఎంపికైనవారి సర్టిఫికెట్ల వెరిఫికే షన్ నిర్వహించి చివరి వారంలో తరగతులు ప్రారంభిస్తామని చెప్పారు. పీహెచ్సీ, క్యాప్,ఎన్సీసీ, స్పోర్ట్స్, భారత్ స్కౌట్స్ కోటా అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను జూన్‌లో నూజివీడు ట్రిపుల్ ఐటీలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పదో తరగతి ప్రభుత్వ పాఠశాలల్లో చది విన విద్యార్థులకు 4 శాతం డిప్రివేషన్ స్కోర్ను జోడించి మెరిట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక

# ఏదీ..ఫుడ్ సేఫ్టీ?

కడప బ్యూరో – మేజర్ న్యూస్

కాలం వేగంగా పరుగెడుతోంది.. మనిషి కూడా కాలంతో పోటీపడి పరుగెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నాడు. ఈ క్రమంలో ఆరోగ్యంపై శ్రద్ధ వహించడమే మరిచి పోతున్నాడు. సరైన ఆహారం తినేందుకు కూడా సమయం దొరకనంతగా బిజిబిజీగా గడుపుతున్నారు. దీంతో బయట ఆహారం తీసుకునేవారి సంఖ్య పట్టణాలతోపాటు పల్లెల్లోనూ పెరిగిపోతోంది. ఉదయం బయటకు వెళితే తిరిగి ఇంటికి ఎప్పుడు వస్తామో తెలియని పరిస్థితి. ఇలాంటి సందర్భాల్లో వారికి హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లే దిక్కవుతున్నాయి. కానీ ప్రామాణిక నిబంధనలను హోటళ్ల నిర్వాహకులు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు పాటించటం తప్పనిసరి. నిబంధనల ప్రకారం వండిన పదార్థాలను నిల్వచేయకూడదు. తాగునీటికి ఫిల్టర్ తప్పనిసరి. వంటనూనెను ఒక్కసారికి మించి వినియోగించరాదు. మురుగునీటికి ప్రత్యేక వ్యవస్థ ఉండాలి. నాణ్యమైన పదార్థాలనే ఉపయోగించాలి. నిబంధనల ప్రకారం ఫుడ్ పాయిజన్ వల్ల వినియోగదారుడు అనారోగ్యం పాలైతే హోటల్ యజమాని తగు నష్టపరిహారం చెల్లించాలి. ఆ హోటల్ను సీజ్ చేసి బాధ్యుడికి 6 నెలల జైలు శిక్షవిధించాలి. కానీ ఎక్కడా ఇవేం అమలు కావటం లేదు. ఫుడ్ ఇన్స్పెక్టర్లు తనిఖీలు చేపట్టి శాంపిల్స్ సేకరించినా రాజకీయ ఒత్తిళ్లతో కేసుల నుంచి బయటపడుతున్నారు. అధికారులు కూడా ఫిర్యాదు అందినా చర్యలు తీసుకోవడానికి వెనకాడుతున్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణే రెండు రోజుల క్రితం కడప ఆప్సర సర్కిల్లోని ఒక హోటల్పై అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. కుళ్లిన చికెన్ అమ్ముతున్నా.. బాధితులు స్వయంగా చికెన్తో సహా ఫిర్యాదు చేశారు. అయినా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

**సర్వం కల్తీమయం..**

ప్రధానంగా కడప, ప్రొద్దుటూరు వంటి ప్రాంతాల్లో మొత్తం మీదా 500 లకు పైగా రెస్టారెంట్లు, హోటళ్లున్నాయి. 200 వరకూ స్వీట్ షాపులు, బేకరీలు, తినుబండారాలు తయారుచేసే పరిశ్రమలున్నాయని, వీటిలో చాలా వరకూ కల్తీ పదార్థాలను వినియోగించి తినుబండారాలను తయారు చేస్తున్నాయనీ సాక్షాత్తూ ప్రభుత్వ రికార్డులే చెబుతున్నాయి. కేవలం ఫుడ్ పాయిజనింగ్ కారణంతోనే కడప పట్టణంలోని ఆసుపత్రుల్లో నెలలో 100 కేసులు నమోదవుతున్నాయి. అయినా అధికారులు స్పందించడం లేదు. కడప, ప్రొద్దుటూరు, బద్వేల్, మైదుకూరు, పులివెందుల, జమ్మలమడుగు ఇలా.. ఏ పట్టణ ప్రాంతంలో కూడా అధికారులు దాడులు నిర్వహించిన దాఖలాలు లేవు. ఫలితంగా హోటల్, రెస్టారెంట్, బిరియాని సెంటర నిర్వాహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండానే సందుకొక బిరియాని సెంటర్ ఏర్పాటు అవుతోంది. నాసిరకం పదార్థాలతో బిర్యానీ చేసి తక్కువ ధరకు యథేచ్ఛగా విక్రయాలు సాగిస్తున్నారు. రూ.99, 100, 120 ఇలా ధరలు నిర్ణయించి పెద్దపెద్ద బోర్డులు పెట్టి అమ్మకాలు సాగిస్తున్నారు. ఇక రోడ్లపై, సందు గొందుల్లో ఉన్న కొన్ని చికెన్ బండ్ల వద్ద కూడా నాసిరకం చికెన్ అమ్మకాలు సాగిస్తున్నారు. అందమైన రంగులద్ది, రకరకాల మసాలాలో పట్టించి ఒకే నూనెలో చికెన్, చేప, మటన్, లివర్ ఇలా అన్ని రకాలు వేపుడు వేసి అమ్ముతుంటారు. ఒకరోజు రాత్రి మసాలు పూసి పెట్టిన చికెన్ రెండు, మూడు రోజుల పాటు నిల్వ ఉంచి విక్రయిస్తున్నారు.

**కల్తీ ఆహారం తిని ఆస్పత్రి పాలు..**

హోటల్లో ఆహారం అంటే రోగాలని కొనుక్కు తిన్నట్లే.. హోటల్ అనే కాదు మీరు కొనే మాంసం కూడా భయంకర రోగాలని ప్రజల లోపలికి చేరవేస్తున్నాయి. కొన్ని రోజుల క్రితం కడప పట్టణంలోని కొన్ని హోటల్స్, బిర్యానీ సెంటర్లలతో పాటు జిల్లాలో పలు ప్రాంతాలలో ఫుడ్ పాయిజన్తో నిత్యం పలువురు ఆస్పత్రి పాలవుతున్నారు. కడప ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఓ బిర్యానీ సెంటర్లో బిర్యానీ తిని 8 మందికి వాంతులు విరేచనాలతో ఆసుపత్రి పాలయ్యారు. మైదుకూరులో కూడా ఇటువంటి ఘటనే, ఓ హోటల్లో బిర్యానీ తిని నలుగురు మిత్రులు ఆసుపత్రి పాలయ్యారు. ఇక కుళ్లిన చికెన్ అమ్మకాలు కడప నగరంలోని కొన్ని పేరుమోసిన హోటళ్లు, చికెన్ సెంటర్లలో సర్వసాధారణంగా మారిపోయింది. ఇలా.. బయట పడినవి కొన్నే. వెలుగులోకి రాని ఘటనలు మరెన్నో ఉన్నట్లు జగమెరిగిన సత్యమే. గతంలో ఫుడ్ పాయిజన్ అయిన సందర్భంలోనూ అధికారులు దాడులు చేసిన దాఖలాలు లేవు. ప్రతి రోజూ ఏదో చోట ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో నాణ్యతలేని ఆహారం తిని ప్రజలు రోగాలు తెచ్చుకుంటున్నారు. డబ్బులిచ్చి మరీ ఆహారంతో పాటు రోగాలను కొంటున్నాం. కల్తీ ఆహార పదార్థాలు, పరిశుభ్రత పాటించని హోటళ్లపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం ప్రజలకు శాపంగా మారింది.

**నాణ్యతలేని మసాలాలు..**

ఫౌల్ట్రీ ఫారాల్లో చచ్చిన కోళ్లని తెచ్చి వాటితో బిర్యానీ వండి మనకు వడ్డిస్తున్నారు. కొవ్వు నూనెలు, డాల్డా కలిపిన నెయ్యి, పత్తిగింజల నూనెను చాలా హోటళ్లలో ఉపయోగిస్తున్నట్లు సమాచారం. ఎక్కడో మారుమూల ప్రాంతాల్లోనే జరుగుతుందనుకోవటం పొరపాటు. ఏసీ హోటళ్లు.. రెస్టారెంట్లలోనూ కల్తీ పెద్ద ఎత్తున జరుగుతోంది. మిగిలిపోయిన ఆహారాన్ని ఫ్రిజ్లో ఉంచి వేడిచేసి వడ్డించడం, నిల్వఉంచిన మాంసంతో చేసిన బిర్యానీలతో, ఇతర వంటకాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. సరిగ్గా ఉడికించని మాంసం తింటే అందులోని బ్రుసెల్లోసిస్ వైరస్ మనిషి శరీరంలోకి చేరుతుందని నేషనల్ రీసెర్చ్ సెంటర్ ఆన్ మీట్ నిర్వహించిన పరిశోధనలో తేలింది. ఈ వైరస్ మనలో ఫ్లూతో సహా ఎనిమిది రకాల వ్యాధులకి మూల కారణం, మేకలు, గొర్రెలను తక్కువ ధరకు వస్తున్నాయని హోటల్ నిర్వాహకులు వాటినికొని మనకు వండి పెడుతున్నారు. ఇలా.. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న హోటళ్లు, రెస్టారెంట్లు, బిర్యానీ సెంటర్లు, చికెన్ సెంటర్లపై ఉక్కుపాదం మోపాలని ప్రజల నుంచి డిమాండ్ వినిపిస్తోంది. ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆ దిశగా అడుగులేస్తారో లేదో.. వేచిచూడాలి.


# ఎంఎస్ఎంఈలతోనే.. సాధికారత సాధ్యం..!

(మొదటి పేజీ తరువాయి)

శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రోత్సాహక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో వ్యాపార, పెట్టుబడి ధోరణిలో.. పారిశ్రామిక రంగం వైపు అవగాహన పెంచడం, పెట్టుబడి సాయం అందిస్తోందన్నారు. దేశంలో 10 లక్షల నుండి 120 కోట్ల పెట్టుబడితో నిర్వహించే ప్రతి పరిశ్రమను సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల క్రింద చేర్చడం జగిందన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు.. దేశం సర్వతో ముఖాభివృద్ది చెందాలంటే.. భారీ పరిశ్రమలతో పాటు ఎంఎస్ఎంఈ ల పురోభివృద్ధి కూడా ఎంతో ముఖ్యం అన్నారు. పరిశ్రమలలో ఒక భాగంగా ఉన్న ఎంఎస్ఎంఈ విభాగాన్ని.. ఒక ప్రత్యేక పారిశ్రామిక రంగంగా ఒక పాలసీని తీసుకురావడం, అందుకు సంబంధించి "ఉద్యం" పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరుగుతోందన్నారు. ఒక వ్యాపారాన్ని ప్రారంభించే ప్రతి ఒక్కరు ఉద్యం పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని.. ప్రభుత్వం నుండి అందే అన్ని రకాల రాయితీలను పొందేలా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. కడప జిల్లా పరిశ్రమల గురించి ప్రస్తావిస్తూ ఈ జిల్లాలో డీఆర్డీఏ, మెప్మా పరిధిలో జరుగుతున్న మహిళాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో పేదరిక నిర్మూలన, మహిళా అభివృద్ధి, సాధికారిత, పొదుపు సంఘాల బలోపేతంలోనే సాధ్యం అవుతుందన్నారు. పిఎమ్ఈజిపి, పిఎమ్ విశ్వకర్మ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ఎంటర్ప్రెన్యూర్ షిప్ ను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. ఏపి ఎంఎస్ఎంఈ డెవెలప్మెంట్ కార్పోరేషన్ ద్వారా రాంప్ ప్రోగ్రాం లాంచ్ చేయడం జరిగిందన్నారు. జిల్లా నుండి ఎలెక్ట్రిక్ ట్రాన్స్ఫార్మర్స్, బైరైటీస్, బేరియం క్లోరైడ్ వంటి ఉత్పత్తులు అధికంగా మేజర్ ఎగుమతులు చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఈ ల అభివృద్ధి కోసం ఐటీఆర్ ట్రైనింగ్, జెడ్ సర్టిఫికేషన్, వెండర్ డెవెలప్మెంట్ ప్రోగ్రాం వంటి ప్రభుత్వ ప్రోత్సాహక కార్యక్రమాల ద్వారా ఎంటర్ప్రెన్యూర్లకు ప్రోత్సాహాన్ని కల్పిస్తోందన్నారు.

**పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తున్నాం.. కలెక్టర్**

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రామిక వేత్త తయారు కావలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్ష అని ఆ దిశగా మహిళలను యువతను జిల్లా అధికారులు ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో పరిశ్రమల కేంద్రం క్రింద రూ. 17,012.48 కోట్ల పెట్టుబడులతో మొత్తం 28 భారీ పరిశ్రమలు నడుస్తున్నాయని, దాదాపు 16, 208 మందికి ఉపాధిని కల్పిస్తున్నాయన్నారు. అలాగే జిల్లాలో ఎంఎస్ఎంఈ వివరాలను ఆయన తెలియజేస్తూ.. 79,438 పవర్ కనెక్షన్లు, 3,429 మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లు, 17,100 సర్వీసింగ్ యూనిట్లు, 9,617 ట్రేడ్ యూనిటకు, 17,243 నాట్ వర్కింగ్ యూనిట్లు, 32, 618 నాట్ ఎంఎస్ఎంఈ యూనిట్లు, 80,007 సర్వేడ్ యూనిట్లు ఉన్నాయన్నారు. జిల్లా మొత్తంగా ఏర్పాటైన యూనిట్లలో 77,746 యూనిట్లు ఉద్యం రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. కొత్త యూనిట్ల స్థాపనకు జిల్లాలో ఇప్పటి వరకు సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా.. అందిన దరఖాస్తుల్లో 3,526 ఇండస్ట్రియల్ క్లియరెన్స్ కోసం అందగా.. 3,426 ఆమోదం పొందయంజ్, 86 తిరస్కరించబడ్డాయన్నారు. 14 ప్రాసెసింగ్ లో ఉన్నాయని, ఎలాంటి దరఖాస్తులు పెండింగులో లేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మంచి సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. కడప జిల్లాలో ఆ దిశగా కొప్పర్తి పారిశ్రామిక వాడను.. రాష్ట్రంలోనే మోడల్ ఇండస్ట్రియల్ పార్కుగా తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. అందులో



భాగంగంగానే.. కొప్పర్తి పారిశ్రామిక వాడలో జిల్లాకే తలమానికంగా "ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ (ఈఎంసీ)" క్లస్టర్ లో పరిశ్రమలు రూపు దిద్దుకుంటున్నాయన్నారు. ఎన్నో ప్రతిష్ఠాత్మకమైన కంపెనీలు కొప్పర్తి పారిశ్రామిక వాడలో రూపుదిద్దుకుంటున్నాయని.. దీంతో జిల్లా యువతకు భారీగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు, కాంట్రాక్టర్లకు, పెట్టుబడిదారులకు మంచి అవకాశాలు పెరగనున్నాయని.. భవిష్యత్తులో జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధిలోకి రానుందని తెలిపారు. ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ... స్థానికంగా ఉన్న ఇండస్ట్రీలలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని, ఇండస్ట్రీలో మ్యాన్ పవర్ అవసరం చాలా ఎక్కువగా ఉందన్నారు. స్థానిక యువత లోకల్ గా ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఎమ్మెల్యేలు ఆదినారాయణ రెడ్డి, పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిలు మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిగా స్వయం సహాయక సంఘాల వ్యవస్థను ఏర్పాటు చేసిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఎన్నో రకాల సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో కుటుంబాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక సహకారంతో.. ఆర్థిక పరిపుష్టిని సాధించాయన్నారు.

**కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్ పరిశీలన..**

అంతకు ముందు.. కొప్పర్తి లోని 540 ఎకరాల్లో ఏర్పాటైన మెగా ఇండస్ట్రియల్ హబ్లో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లో నిర్మించిన యూనిట్లను రాష్ట్ర మంత్రి పరిశీలించారు. ఈఎంసి క్లస్టర్లోని అన్ని ప్రాంతాల్లో కలియతిరిగి అక్కడ జరుగుతున్న ఇతర అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. అలాగే అధునాతన సదుపాయాలతో నిర్మితమైన ఎగ్జిక్యూటివ్ గెస్ట్ హౌస్ ను పరిశీలించి అక్కడ వాతావరణం, జరుగుతున్న పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇండస్ట్రియల్ పార్కులో మౌలిక సదుపాయాలు, అన్ని రకాల వనరులను, అక్కడి నిర్వహణ యూనిట్లను, కొత్త ప్రాజెక్టుల ప్రతిపాదనలను ఏపిఐఐసి, జిల్లా పరిశ్రమలశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. నాణ్యతతో పాటు అక్కడ సిబ్బంది, సదుపాయాలు తదితర వివరాలను వారు యజమాన్యంను అడిగి తెలుసుకున్నారు. వారికి పలు సలహాలు, సూచనలు ఇస్తూ.. ఇక్కడ ఉత్పత్తి, ఉపాధి అవకాశాలు, సదుపాయాలకు సంబందించి ఎలాంటి అవసరాలు ఉన్నా ప్రభుత్వానికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి ఐఐసీ జోనల్ మేనేజర్ శ్రీనివాసమూర్తి, ఇండస్ట్రియల్ జీఎం చంద్ బాషా, డిఆర్డీఏ, మెప్మా పీడీలు ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్, డిపిఎంలు, ఏ.పి.డి.లు, మెప్మా సి.ఎం.ఎం.లు, సెర్ప్ సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు, పలువురు పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు 50 సబ్సిడీతో వేరుశనగ, మినుము విత్తనాలు

**మండల వ్యవసాయ అధికారి రమేష్**

**లింగాల మేజర్న్యూస్ :** లింగాల మండల వ్యాప్తంగా వేసవిలో బోర్ల కింద వేరుశనగ మరియు మినుము సాగు చేసే రైతులకు నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్–ఆయిల్ సీడ్స్ పథకం కింద 50% సబ్సిడీతో రేపటినుండి విత్తనాలకు రిజిస్ట్రేషన్లు సంబంధిత రైతు సేవా కేంద్రంలో చేసుకోవాలని లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ విత్తనాలు ఒక కేజీ పూర్తి మొత్తము 96 రూపాయలు, అందులో సబ్సిడీ 48 రూపాయలు ఫోను రైతువాట ఒక కేజీకి 48 రూపాయలు కట్టవలసి ఉంటుంది. అనగా 30 కేజీల బస్తా పూర్తి ధర 2880 రూపాయలు కాగా అందులో 1440 రూపాయలు సబ్సిడీ పోను రైతు ఒక బస్తాకు 1440 కట్టవలసి ఉంటుంది.అలాగే మినుములు పూర్తి ధర ఒక కేజీకి 140 రూపాయలు కాగా అందులో సబ్సిడీ 70 రూపాయలు ఫోను రైతు ఒక కేజీకి 70 కట్టవలసి ఉంటుంది. మినుము నాలుగు కేజీల ప్యాకెట్ సబ్సిడీ పోను 280 రూపాయలురైతు కట్టవలసి ఉంటుంది. వేరుశనగ,మినుము పంటలు సాగుచేసే రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని సంబంధిత రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని తెలిపారు.

# ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశాలకు

(మొదటి పేజీ తరువాయి)


చేస్తామన్నారు. ఒక్కొక్క క్యాంపస్లో ఉన్న 1,000 సీట్లకు అదనంగా ఈడబ్ల్యూఎస్ సీట్లు మరో 100 ఉన్నాయని తెలిపారు. దీంతో 4 క్యాంపస్ ల్లో కలిపి 4,400 సీట్లు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. పీయూసీకి ఏడాదికి ట్యూషన్ ఫీజు రూ.45 వేలు, ఇంజినీరింగ్కు ఏడాదికి రూ.50 వేలు, తెలుగు రాష్ట్రాలకు చెందినవారు కాకుండా ఇతర రాష్ట్రాల వారికి 25 శాతం సూపర్ న్యూమరరీ సీట్లు అందు బాటులో ఉండగా, అలాంటి అభ్యర్థులు ఏడాదికి ట్యూషన్ ఫీజు రూ.1.50 లక్షలు చెల్లించాలని తెలి పారు. పీయూసీ చదివిన తరువాత విద్యార్థులు ట్రిపుల్ ఐటీ నుంచి బయటకు వెళ్లి చదువుకోవాలనుకుంటే అందుకు అవకాశం ఉంటుందని వివరిం చారు. అప్లికేషన్లో అభ్యర్థి మెరిట్, కేటగిరీ, వారు ఇచ్చిన ప్రాధాన్యత ప్రకారం క్యాంపస్ కేటాయించ బడుతుందని తెలిపారు. ఒకసారి క్యాంపస్ కేటాయించిన తరువాత ట్రాన్స్ఫర్స్ అనుమతించ బడవని స్పష్టం చేశారు.

# బ్రహ్మంగారి పంచామృతాభిషేకం మహా పూజ

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్య అతిథులుగా జగన్మాత శ్రీ ఈశ్వరి మహాదేవి అమ్మవారి మఠం మఠాధిపతులు శ్రీ వీరకుమార స్వాముల వారు, శ్రీ ఆచలానంద ఆశ్రమ మఠాధిపతులు శ్రీ విరాజానంద స్వాముల వారు, బ్రహ్మంగారి వంశీకులు, పూర్వపు మఠాధిపతులు పెద్ద కుమారులు శ్రీ వెంకటాద్రి స్వాముల వారు పాల్గొన్నారు. ఈ అభిషేక మహా పూజలో వినాయకుడు, శ్రీ మాత గోవింద మాంబా సమేత వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దంపతులు, శ్రీ ఈశ్వరి మహాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీర బ్రహ్మేంద్ర స్వాముల వారి దీక్షాపరులు, స్థానిక భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.

## చిన్న పరిశ్రమలకు చేయూతనివ్వాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు గౌడుగునూరు మునెయ్య వినతి



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** చిన్న పరిశ్రమల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గురువారం కడప జిల్లా పర్యటన భాగంగా పేరుపోగు వెంకటేశ్వరావు వర్గం చెందిన ఎ.పి,ఎం.ఆర్.పి.ఎస్. తెలుగు రాష్ట్రాల కార్యదర్శి అయిన గౌడుగునూరు మునెయ్య, ఏ.పి, ఎం.ఆర్.పి.ఎస్. రాష్ట్ర కార్యదర్శి మిద్దె వెంకటరమణలు కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎస్.సి. వర్గీకరణను ఆమోదించినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ మంత్రి శ్రీనివాస్‌కు ఎస్.సి. వెనుకబడిన, నిరుపేదలైన నిరుద్యోగులకు పరిశ్రమల శాఖ ద్వారా, ఏదైనా స్కీమ్స్ ద్వారా గాని మమ్ములను ఆదుకోవాలని వినతి పత్రమును అందజేశారు.

# పర్యాటకులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య

### క్రూరమైన దాడికి పాల్పడిన ముష్కరులను కఠినంగా శిక్షించాలి
### కడప అంబేద్కర్ సర్కిల్లో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించిన సిపిఎం నాయకులు




**కడప సిటీ, మేజర్‌న్యూస్ :** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం లో నిన్న జరిగిన ఉగ్రవాద దాడిని పిరికిపంద చర్య అని, అత్యంత హేయమైన, క్రూరమైన దాడికి పాల్పడిన ముష్కరులను కఠినంగా శిక్షించాలని సిపిఎం కడప నగర కార్యదర్శి ఎ.రామమోహన్ తెలిపారు. గురువారం సాయంత్రం కడప అంబేద్కర్ సర్కిల్ నందు హంతక ముఠాల తుపాకి గుండ్లకు బలైన వారికి ప్రగాఢ సంతాపాన్ని ,వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి చేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని ఆయన తెలిపారు .ప్రాణం విలువ తెలియని కిరాతక హంతకుల దుష్ట చర్యలను సమస్త సమాజం ఖండించాలని పిలుపు నిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేతగానితనం కారణంగానే ఉగ్ర దాడులు జరుగుతున్నాయని ఆక్షేపించారు. ఉగ్రవాదులు ఎక్కడో దాక్కొని అమాయకులైన ప్రజల పైన తుపాకీ తూటాలు ఎక్కు పెట్టడం నీతిమాలిన చర్య అని ఆయన విరుచుకుబడ్డారు. మానవత్వం ఉన్న వారెవరు ఇలాంటి చర్యలు చేపట్టరని తెలిపారు. ఇలాంటి ఉగ్రమూఖలను తప్పకుండా తుదముట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం కల్లబొల్లి మాటలు, కాలక్షేపాన్ని వదిలేసి భారతీయుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరారు. జమ్మూ కాశ్మీర్లో శాంతిభద్రతలను పునరుద్ధరించామన్న మోడీ, అమిత్ షా ప్రచారం బూటకమని తేలిపోయిందన్నారు. ఇప్పటికైనా జమ్ము కాశ్మీర్ ప్రజల సమస్యలకు రాజకీయ పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. కిరాయి మూకల, హంతక ముఠాల తుపాకీ గుండ్లకు బలైన వారికి ప్రగాడ సంతాపాన్ని, వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. క్షత్రగాత్రులకు ఉన్నత స్థాయి వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మనోహర్ కమిటీ సభ్యులు దస్తగిరిరెడ్డి, కే శ్రీనివాసుల రెడ్డి, చంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి, శివకుమార్, కుమారస్వామి రెడ్డి, విజయ్, నరసింహ, గోవిందు, రవి, జార్జి, అజయ్ రాహుల్, ఉదయ్, శ్రీను, సురేంద్ర, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

### ఎంపీడీవో రమణారెడ్డి

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రమణారెడ్డి తెలిపారు. మండలంలోని ఎంపీపీ, వైస్ ఎంపీపీ లు, జడ్పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాలని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు తమ తమ శాఖల ప్రగతి నివేదికలతో హాజరుకావాలని ఆయన కోరారు. ఆయా శాఖలకు సంబంధించిన సమస్యలను సమావేశంలో చర్చిస్తామని ఆయన తెలిపారు.

## శాంతి, ఆరోగ్యం,లక్ష్యసాధనకు మార్గదర్శి ధ్యానమే



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** శాంతి,ఆరోగ్యం,లక్ష్యసాధనకు మార్గదర్శి ధ్యానమే అని ప్రముఖ ధ్యాన గురువులు వి.జయలక్ష్మి, ఎన్.రాజ్య లక్ష్మి తెలిపారు. గురువారం వారు స్థానిక వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో పిరమిడ్ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ శిబిరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. సిద్దేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పిరమిడ్ శక్తి, శ్వాసపద్ధతుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో మానసిక ఒత్తిడి, ఆందోళన, అసంతృప్తి సమస్యలుగా మారుతున్న తరుణంలో, ప్రజలలో ఆరోగ్యకరమైన జీవనశైలి పెంపొందించేందుకు ధ్యానం ఒక గురువుగా తీర్చిదిద్దుతుందని తెలిపారు. ముఖ్యంగా పిరమిడ్ ఆకారపు నిర్మాణంలో ధ్యానం చేయడం వల్ల శరీరానికి, మనస్సుకు కలిగే శక్తివంతమైన ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల హెచ్‌వోడిలు రామ మోహన్ రెడ్డి, నరసింహ స్వామి, సుకుమార్ రెడ్డి, డాక్టర్ ప్రసాద్, అడ్మినిస్ట్రేటర్ ఎం.రజనీకాంత్ రెడ్డి,ప్లేస్ మెంట్ ఆఫీసర్ నసీర్ హుస్సేన్ అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కస్తూరిబాలో మెరిసిన ఆణిముత్యాలు

### ప్రిన్సిపల్ నసీం మునిషా అభినందనలు



**వల్లూరు,మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వల్లూరు లో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో వెలువడిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థినిలు మంచి ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ నసీం మునిషా అభినందించారు, వారిలో ఎస్. మునివీణ (553), కె. మణిశ్విని(542), జె. జాహ్నవి (536) మార్కులు సాధించడం జరిగిందన్నారు, ఇదే ఉత్తీర్ణత పై తరగతుల్లో కష్టపడి బాగా చదివి రాణించాలని ప్రిన్సిపల్ ఆకాంక్షించారు, ఆహ్లాదకరమైన వాతావరణంలో మంచి విద్య క్రమశిక్షణతో పాటు వసతిభోజన సదుపాయాలు అందించి కార్పొరేట్ స్థాయికి దీటుగా బోధనను అందిస్తున్నామన్నారు, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినిలను ఉపాధ్యాయునిబృందం ప్రశంశాలతో ముంచెత్తారు.

## పులివెందులలో ఖరీఫ్ ప్రణాళిక 2025 -26 పై మండల స్థాయి సమావేశం




**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల మండలంలోని వెలుగు ఆఫీస్ లో ప్రకృతి వ్యవసాయ, వెలుగు, వ్యవసాయ శాఖ సిబ్బందితో కలిసి సమన్వయ మీటింగ్‌లో మండలం వ్యవసాయ అధికారి నాగలక్ష్మి మాట్లాడుతూ రసాయనాలు పురుగుమందులు విచ్చలవిడిగా వాడటం ద్వారా వాతావరణం కలుషితమై మనం తీసుకుంటున్న నీరు గాలి చెడిపోయాయి వాటితో మన ఆరోగ్యాలు దెబ్బతినిపోవడం క్యాన్సర్,గుండె జబ్బులు, గర్భకోశ వ్యాధులు, వస్తున్నాయి ప్రకృతి వ్యవసాయం ప్రతి ఒక్కరు పాటించాలని అన్నారు. వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ గురు రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ప్రకృతి వ్యవసాయని ప్రోత్సహించి కిచెన్ గార్డెన్స్ వేసుకోవాలని మంచి ఆరోగ్యమైన ఆహారాన్ని అందరికీ అందించాలని ఈ ఖరీఫ్ ప్రణాళికలు రూపొందించాలి అన్నారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఆర్ఎస్‌కే ఇంచార్జులు కలిసి ఈ పంటలో, మట్టి పరీక్షలో పాల్గొని కలిసి కేఏపి చెయ్యాలని తెలియజేసారు. మండల అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గురు రాజు మాట్లాడుతూ ఏపిసిన్ఫ్, సిబ్బందితో విఓఏ, సిసి,లు కలిసి ఖరీఫ్ ప్రణాళిక చెయ్యాలని, ఎలాంటి ఇబ్బంది ఉన్న తెలియజేయ్యాలని తెలియజేసారు. ఏపిసిన్ఫ్, మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల ప్రకారం మండలం లో కేఏపి లో భాగంగా పిఎండిఎస్, విత్తన గుళికలు తయారు, మోడల్స్, ఏ, గ్రేడ్, ఎటిఎం, మోడల్స్ గూర్చి తెలియజేసారు. నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎక్కువ అరటి ఉన్న ఈ మండలంలో ఏక పంటలు లేకుండా పలు పంటలు వేసుకోవాలి ప్రధాన పంటలో వచ్చే ఖర్చును ఈ పంటలు తీసుకోవచ్చని అరటి చుట్టూ అవిస దట్టంగా వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో యూనిట్ ఇంచార్జ్ రామ్మోహన్ నాయుడు, జయ నాయక్, విఓఏలు, ఆర్ఎస్‌కె ఇంచార్జిలు, ఏపి సిన్ఫ్, సిబ్బంది, సిసిలు, ఏఇఓ లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఉత్తమ రైతులు పాల్గొన్నారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్యవైశ్య కార్పోరేషన్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య..!



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా బద్వేల్ పట్టణానికి చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రఆర్యవైశ్య కార్పోరేషన్ డైరెక్టర్ వెంకట సుబ్బయ్య గురువారము శాసన, న్యాయ పాలన మరియు అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖమాత్యులు ఎన్.ఎమిడి ఫరూక్‌ని గురువారం ఆయన స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు నిరుపేదలైన టువంటి ఆర్యవైశ్య లు ఆర్థికంగా ఇబ్బందులు గురవుతున్నారు వారి అభ్యున్నతి కోసమై మంత్రి కి వివరించి వారి సలహాలు తీసుకున్నానని ఆయన తెలిపారు.నిరుపేదలైన ఆర్యవైశ్య లనుగుర్తించి వారి వ్యాపార ఆర్థిక అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో నిరుపేదలైన ఆర్యవైశ్యులకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా తమ వంతు బాధ్యతగా నిధులు మంజూరు చేయించి వారి నిరుపేదలైన ఆర్యవైశ్య లకు వ్యాపార అభివృద్ధికి తోడ్పడతాన ని ఆయన తెలిపారు.

## తప్పును, తప్పని ప్రశ్నించడం తప్పా..

(మొదటి పేజీ తరువాయి)

4123 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొదటి నాలుగు స్థానాల్లో జమ్మలమడుగు ఉంటుందన్నారు. జనసేన పవన్ కళ్యాణ్ సహకారంతో కేవలం పది నెలల్లోనే రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు నిలబెట్టారన్నారు. లిక్కర్, ఇసుక, కాంట్రాక్ట్, ఎలక్ట్రికల్, చివరికి నీళ్ళు మొదలుకొని ప్రతీదాట్లో జగన్ దొంగతనం చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 175/0 అన్నారు. వివేకానందరెడ్డి గుండెపోటు ఎంత నిజమో తన కుటుంబం భూములు లాక్కున్న మాట కూడా అంతే నిజం.ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా రమణారెడ్డి, సుధీర్ రెడ్డి, రామసుబ్బారెడ్డి సిమెంట్ పరిశ్రమల నుంచి 80శాతం వీరి వెనకాల నుండి నడిపిస్తోన్న అవినాష్ 20శాతం లబ్ధి పొందుతున్నారని దీన్ని సహించబోమన్నారు. తప్పును ప్రశ్నించడం తప్పా.. స్థానికులకు న్యాయం జరిగే వరకు తాను పోరాటం ఆపనన్నారు. ఇక్కడ సిమెంట్ పరిశ్రమకు వైసీపి నాయకులకు మిలాఖత్ ములాఖత్ రెండూ ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి మండలం ఇన్చార్జీలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

NAME CHANGE

I, KUDUMULA V TEJ SAI REDDY, S/o. KUDUMULA VENKATESWAR REDDY, R/at D.No. 3/8384-4B, Akkayapalli, Ravindra Nagar, Kadapa, YSR Dist, AP. Have changed my name from KUDUMULA V SAI KUMAR REDDY (Old Name) to KUDUMULA V TEJ SAI REDDY (New Name).

## ఘనంగా వీర భోగ వసంత వెంకటేశ్వర స్వామి ఆరాధన మహోత్సవాలు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 7వ తరం వంశస్థులు 11వ మఠాధిపతులు పూజ్యులు శ్రీశ్రీశ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వాముల వారి చతుర్థ(4వ ఆరాధన మహోత్సవం) ఘనంగా నిర్వహించారు. గురువారం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం ప్రాంగణంలో ఉన్న పూర్వపు మఠాధిపతి వీరబోగ వసంత వెంకటేశ్వర స్వామి సమాధి వద్ద శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఎనిమిదవ తరం మనవడు శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వాముల వారు ధర్మపత్ని శ్రీ మాత చంద్రావతమ్మ గారి ప్రథమ పుత్రుడు బ్రహ్మశ్రీ వెంకటాద్రి స్వాములవారు ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ పూర్వపు మఠాధిపతి కుమారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, పూజారులు, శిష్యులు పాల్గొన్నారు.

## కొవ్వొత్తుల నిరసన కార్యక్రమం




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** జమ్ము కాశ్మీర్ లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా గురువారం పోరుమామిళ్ల పట్టణం గాంధీ బొమ్మ సెంటర్‌లో అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన ప్రదర్శన కార్యక్రమం జరిగింది. తీవ్రవాదం నశించాలి- హిందూ ముస్లిం ల ఐక్యత వర్ధిల్లాలి అని పెద్ద ఎత్తున నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ముస్లిం మత పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

### ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** పంచాయతీరాజ్ శాఖ ద్వారానే గ్రామాల అభివృద్ధి చెందాయని మండల ఎంపీపీ కానవల జయచంద్ర రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఏప్రిల్ 24న జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని దువ్వూరు లోని మండల సభా భవనంలో ప్రత్యేక సభ నిర్వహించబడింది. సమావేశం ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి అధ్యక్షత వహించగా, మండల పంచాయతీ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సమక్షంలో కార్యక్రమం జరిగింది. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ, డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ జయచంద్ర రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం లు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి సంబంధించి పలు కీలక అంశాలపై మండలంలోని అధికారులతోచర్చలు జరిపారు. మండల ప్రజల అభిప్రాయాలను సేకరించి, అభివృద్ధి దిశగా తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించబడింది. అలాగే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంతో పంచాయతీరాజ్‌తో అనుబంధం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, మండల విద్యాశాఖ అధికారి భాస్కర్, ఉపాధి సిబ్బంది మాధవి లత, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీ సభ్యులు, పాల్గొన్నారు.

## లింగాల ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీరాజ్ దినోత్సవం




**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంపీ డీవో ఎస్, శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి వారి గురించి వారి సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో లోకేశ్వరరావు, జె, ఫ్లోరెన్స్, ఏపీఓ, ఎం,గంగరాజు, ఉపాధి హామీ సిబ్బంది మరియు పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# కొప్పర్తిని పరిశీలించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

### కొప్పర్తి ప్రాధాన్యతను వివరించిన ఎమ్మెల్యే పుత్తా చైతన్య



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** కడప నగర సమీపంలోని కొప్పర్తి పారిశ్రామిక వాడను రాష్ట్ర ఎంయస్‌ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పరిశీలించారు. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి స్వయంగా పారిశ్రామిక గురించి మంత్రికి వివరించారు. గురువారం జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి కొండపల్లి కొప్పర్తి పరిశీలించి ఎంయస్‌ఎంఈ ల ఏర్పాటుపై అధికారులతో చర్చించారు. నూతన పరిశ్రమల నిర్మాణం కోసం ఎంత ప్రదేశం కాలిగా ఉంది.. కంపెనీలకు కావలసిన సదుపాయాలు, ప్రభుత్వం తరపున కంపెనీలకు రాయితీలు, విద్యుత్, నీరు, సెక్యూరిటీ వంటి అంశాల పైన ఆరా తీశారు. కొప్పర్తి లోని 540 ఎకరాల్లో ఏర్పాటైన మెగా ఇండస్ట్రియల్ హబ్ లో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ లో నిర్మించిన యూనిట్లను రాష్ట్ర మంత్రి పరిశీలించారు. ఈఎంసి క్లస్టర్ లోని అన్ని ప్రాంతాల్లో కలియతిరిగి అక్కడ జరుగుతున్న ఇతర అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. అలాగే.. అధునాతన సదుపాయాలతో నిర్మితమైన ఎగ్జిక్యూటివ్ గెస్ట్ హౌస్ ను పరిశీలించి అక్కడ వాతావరణం, జరుగుతున్న పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇండస్ట్రియల్ పార్కులో మౌలిక సదుపాయాలు, అన్ని రకాల వనరులను, అక్కడి నిర్వహణ యూనిట్లను, కొత్త ప్రాజెక్టుల ప్రతిపాదనలను ఏపి ఐఐసి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. నాణ్యతతో పాటు అక్కడ సిబ్బంది, సదుపాయాలు తదితర వివరాలను వారు యజమాన్యంను అడిగి తెలుసుకున్నారు. వారికి పలు సలహాలు, సూచనలు ఇస్తూ.. అక్కడే ఉపాధి పని చేస్తున్న కూలీలతో మాట్లాడారు. ఉపాధి పనులు ఎలా సాగుతున్నాయి, కూలి డబ్బులు ఎలా పడుతున్నాయి, గత ప్రభుత్వం - ఈ ప్రభుత్వం పాలన గురించి వారినుంచి అడిగి తెలుసుకున్నారు.కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి కొప్పర్తి ప్రాధాన్యతను మంత్రికి వివరించారు. సమస్యలను వెంటనే పరిష్కరిస్తే అనేక పరిశ్రమలు ఏర్పాటు అయ్యేందుకు మార్గం సుగమం అయుతుందని తెలిపారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో కేంద్ర ప్రభుత్వం కూడా కొప్పర్తిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తోందని ఎమ్మెల్యే చైతన్య రెడ్డి చెప్పారు. మౌలిక వసతుల పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఐఐసీ జోనల్ మేనేజర్ శ్రీనివాసమూర్తి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీవాసుల రెడ్డి, కడప ఎమ్మెల్యే ఆర్ మాదవి రెడ్డి తోపాటు జిల్లా అధికారులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## హెల్మెట్ వాడకం తప్పనిసరి - డిఎస్పీ భావన



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** హెల్మెట్ వాడకం తప్పనిసరి అని డిఎస్పీ భావన తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఉత్తర్వుల మేరకు ప్రొద్దుటూరు డిఎస్పీ భావన, ప్రొద్దుటూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బాల మద్దిలేటి, ప్రొద్దుటూరు రూరల్ ఎస్సై వెంకట సురేష్, ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరు కూడా ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ప్రొద్దుటూరు ౹ మైదుకూరు రోడ్డులోని కొత్తపల్లె సర్కిల్ దగ్గర స్థానిక పబ్లిక్‌కు కొత్త వాహన చట్టాలు, ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్ యొక్క ప్రాముఖ్యత, డ్రంక్ అండ్ డ్రైవ్ వళ్ళ కలిగే నష్టాలు మరియు ట్రాఫిక్ చలానాల వివరాలు గురించి వివరంగా తెలిపి అవగాహన కల్పించారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

### ప్రొద్దుటూరు డిఎస్పి భావన



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో ప్రశాంత జీవనం సాగించాలని ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతంకలిగిస్తే చర్యలు ఉంటాయని ప్రొద్దుటూరు డిఎస్పి పి భావన అన్నారు గురువారం రాత్రి ఫ్యాక్షన్ గ్రామమైన పర్లపాడు సెంటర్లో ప్రజలతో గ్రామ సభ నిర్వహించారు ఎవరైనా అల్లర్లకు పాల్పడిన ప్రేరేపించిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు చిన్న చిన్న విషయాలకు పంతాలకు పోకుండా సామరస్యంగా ఉండాలన్నారు గ్రామంలో ప్రశాంతంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని సూచించారు ప్రస్తుతం సైబర్ క్రైమ్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు దీనిపై అవగాహన కలిగి జాగ్రత్తగా అంటే వీటి బారిన పడకుండా ఉంటామన్నారు ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు రూరల్ సీఐ బాల మద్దిలేటి ఎస్ఐ వెంకటరమణ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## ఎస్సీ వర్గీకరణ పద్మశ్రీ మందకృష్ణ మాదిగతోనే సాధ్యమైంది

### మాట నిలబెట్టుకున్నకూటమి ప్రభుత్వం పై హర్షం వ్యక్తం చేసిన మాదిగ సంఘాల నాయకులు




**అట్లూరు, మేజర్‌న్యూస్:** మాదిగల చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లు అలుపెరగని పోరాటం చేసిన యోధుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాటం వల్లే ఇవాళ ఎస్సీ వర్గీకరణ ఏర్పాటయిందని ఆయన చొరవతో కూటమి ప్రభుత్వం వర్గీకరణ హామీని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, రాష్ట్ర డిప్యూటీ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు మాదిగ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపారు కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలంలో గురువారం ఎమ్మార్పీఎస్, ఎం ఈ ఎఫ్, ఎంఎస్ఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ మద్దూరు కాలనీ నుండి అట్లూరు క్రాస్ రోడ్డు వరకు ర్యాలీగా బయలుదేరి కేక్ కట్ చేసి అనంతరం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా ఎంఈఎఫ్, ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ మాదిగల చిరకాల స్వప్నం ఎస్సీ వర్గీకరణ అమలైన సందర్భంగా ప్రతి ఒక్క మాదిగ బిడ్డ చదువుకోవాలని ప్రతిఒక్క మాదిగ కుటుంబంలో కూడా పిల్లలను ఉన్నత చదువులను చదివించాలని 30 ఏళ్లు పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ ఆయన ఆశయం నెరవేరాలంటే ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఈడి హనుమంతు వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ అధ్యక్షుడు ఓబయ్య, కార్యదర్శి ప్రసాద్, జాతీయ నాయకులు దేవానందం, పంచాయతీ సెక్రెటరీ ఆనందరావు, నేటి దినపత్రిక సూర్య విలేకరి అట్లూరు తిరుపాలు, టీచర్లు గురయ్య, బాలయ్య, ఆనందరావు, సుమన్, జోన్స్ లేమెంటో, జయచంద్ర డిఆర్డిఏ, ఎమ్మార్పీఎస్ నాయకులు డీలర్ ఎల్లయ్య, గోపాల్, వేణు ,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షలలో పాఠశాల స్థాయిలో రికార్డు నెలకొల్పిన లాస్య



సింహాద్రిపురం మేజర్ న్యూస్ పదవతరగతి పరీక్ష ఫలితాలలో సింహాద్రిపురం మండలం కోవరంగుట్ట పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పి.లాస్య 583 మార్కులు సాధించించింది.కోవ రంగుట్టపల్లి గ్రామంలో ఒక సాధారణ కుటుంబంలో నాగ సుధాకర, రమాదేవి దంపతుల కుమార్తె అయిన పి. లాస్య చిన్ననాటినుంచే ప్రాథమిక పాఠశాల విద్య లో అందరికంటే ముందుండి చురుకుగా ఉంటూ అంచెలంచలుగా తన ప్రతిభా పాటవా లను మెరుగుపరుచుకుంటూ 2024-25 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాలలో రికార్డు స్థాయిలో కోవరంగుట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని గత ఫలితాలను అధికమించి పాఠశాల నేడు 583 మార్కులను సాధించిన పి లాస్యకు సింహాద్రిపురం మండల విద్యాశాఖధికారులు ఓబులేసు, ప్రభుదాసు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ,ఎన్ రామ సుబ్బారెడ్డి, అంగడి నాగేంద్ర, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణమ్మ, ఉపాధ్యాయులు సతీష్, సుధాకర్, ఇతర ఉపాధ్యాయులు లాస్యను అభినందించారు.

## పై చదువుల్లోనూ ఉన్నత స్థాయిని సాధించాలి

### ఎంఈఓ నాగేశ్వర్ నాయక్



ముద్దనూరు మేజర్ న్యూస్: బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మార్కులను సాధించడంలో ఉత్తమ ప్రతిభను కనబరిచి, ఉత్తమ స్థానాలను సాధించిన ముద్దనూరు మండల విద్యార్థులు పదవ తరగతికిపై చదువులైనా ఇంటర్మీడియట్, తదితర చదువుల్లో విశిష్ట ప్రతిభ కనపరిచి, ఉన్నత స్థానాలను సాధించాలన్న ఆశాభావాన్ని ముద్దనూరు మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్ వ్యక్తపరిచారు. ఈ విషయమై గురువారం ఆయన మాట్లాడుతూ ముద్దనూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదివిన వైష్ణవి పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 600 మార్కులకు గాను 586 మార్కులు సాధించడం జరిగిందన్నారు. అలాగే ఈ యామవరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కె.బాలాజీ 600 మార్కులకు గాను 583 మార్కులు, మహర్షి హై స్కూల్ విద్యార్థి కె. తేజస్ 583 మార్కులు, శ్రీ సువిధ విద్యా నికేతన్ హై స్కూల్ విద్యార్థిని జి. నవ్య 583 మార్కులు సాధించడం జరిగిందన్నారు. అలాగే మంగపట్నం లోని తెరెసా డిలిమా హై స్కూల్ విద్యార్థిని కీర్తన 600 మార్కులకు గాను 581 మార్కులను సాధించడం జరిగిందన్నారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో, విశేష ప్రతిభ కనపరిచి ఉత్తమ స్థానాలను సాధించిన ముద్దనూరు మండల విద్యార్థినీ, విద్యార్థులు పైచదువుల్లోనూ ఇలాగే విశేష ప్రతిభ కనబరిచి, ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్న ఆకాంక్షను వ్యక్తపరుస్తూ, ముద్దనూరు మండల విద్యార్థిని విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు కలగాలన్న భావాన్ని వ్యక్తం చేశారు.

## తాలూకా స్థాయి హాస్టల్ విద్యార్థుల్లో టాప్ స్థానంలో నిలచిన బిందులత




పులివెందుల మేజర్ న్యూస్ బుధవారం విడుదలైన పది తరగతి పరిక్షల ఫలితాల్లో స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని ఏ.బిందులత మండల సెకండ్ గా నిలిచింది. 579 మార్కులతో తన ప్రతిభను చూపించింది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కార్పోరేట్ విద్యా సంస్థలకు ధీటుగా మార్కులు సాధించడం పట్ల ప్రజలు, ఎస్సీ బాలికల వసతి గృహ వార్డెన్ నాగేశ్వరమ్మ, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వార్డెన్ నాగేశ్వరమ్మ మాట్లాడుతూ ఏ.బిందులత ఎస్సీ బాలికల వసతి గృహంలో ఉంటూ చదువుపై శ్రద్ధ కనబరచి ఈసారి పదోతరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిందని, తాలుకా స్థాయి హాస్టల్ విద్యార్థుల్లో టాప్ స్థానంలో నిలిచిందని ఆమె అన్నారు. హాస్టల్లో చదువుకుంటూ5 79 మార్కులు సాధించడం అర్చనీయమన్నారు. అంతకుముందుగా వార్డెన్ నాగేశ్వరమ్మ బిందులతకు స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

## బిజెపిలో తిరుపాల్ రెడ్డి-25 మంది అనుచరులు చేరికలు

### శశి భూషణ్ రెడ్డి తిరుపాల్ రెడ్డికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానము

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ కాంగ్రెస్ పార్టీలో పులివెందల అసెంబ్లీ కమిటీ సభ్యునిగా బాధ్యత నిర్వహిస్తున్న తిరుపాల్ రెడ్డి తన స్వగృహంలో 25 మంది అనుచరులతో కలిసి భారతీయ జనతా పార్టీ తీర్థం స్వీకరించారు. కాంగ్రెస్ పార్టీ దేశ విచ్ఛిన్నకర శక్తులతో కలిసి ప్రయాణించాలనే ఆలోచనకు ఆయన ఖండించారు .అలానే దేశాన్ని అన్ని రంగాలలో ప్రగతి పథంలో నడిపిస్తున్న నరేంద్ర మోడీ ప్రజారంజక పాలనను స్వాగతిస్తున్నానని తెలిపారు. భారత్ ను విశ్వ గురువుగా చేయాలనే మోడీ ఆశయాలకు వచ్చి పార్టీలో చేరారని ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డితో పాటు శశి భూషణ్ రెడ్డి తిరుపాల్ రెడ్డికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతి శాఖ కన్వీనర్ భాను ప్రకాష్,



అసెంబ్లీ కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మయ్య, చంద్రమోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు విజయ్, శ్రీరాములు, వాజ్పేయి, లక్ష్మీనారాయణ రెడ్డి, రాజశేఖర్,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రకు వెళ్లే వారికి వ్యాధి నిరోధక టీకాలు



కడప - మేజర్ న్యూస్ హజ్ కమిటీ ద్వారా పవిత్ర హజ్‌యాత్రకు వెళ్లే వారికి వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. నాగరాజు గురువారం ప్రారంభించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాధాకృష్ణ నగర్, పాత రిమ్స్ నందు 125 మందికి గాను 115 మందికి ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు హజ్ యాత్రికులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకొని హజ్ యాత్రికులకు ఈనెల 28న వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుందని జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారి డాక్టర్ ఉమామహేశ్వర్ కుమార్ తెలియజేశారు. కార్యక్రమంలో డిఎల్‌ఏటిఓ. డాక్టర్ రవిబాబు, యుపిహెచ్ సి నోడల్ అధికారి డాక్టర్ ఉబేదుల్లా, వైద్యాధికారులు డాక్టర్ సుమధుర డాక్టర్ రోషన్‌జమీర్, డాక్టర్ రియాజ్‌అహ్మద్, డాక్టర్ సుభాని, డాక్టర్ సౌమ్య పీడియా ట్రిషన్, డాక్టర్ సూర్యప్రకాశ్ రెడ్డి జనరల్ ఫిజీషియన్, ఎంపిహెచ్ఈఓ రాధాకృష్ణ, సిఈఓ మునిరెడ్డి, రాఘవేంద్ర, హెల్త్ ఎడ్యుకేటర్ మరియకుమారి సూపర్వైజర్ మహబూబ్‌బాషా, ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.


## మతమార్పిడి ప్రోత్సహించే విధంగా ఉన్న ఫ్లెక్సీలను తొలగించండి

### కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలో రింగురోడ్డు చుట్టూ మతమార్పిడిని ప్రోత్సహిస్తున్న ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారని వాటిని వెంటనే తొలగించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి, మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి బిజెపి నాయకులు తో కలిసి గురువారం కమిషనర్ రాముడుకు ఆయన కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో మతమార్పిడిని ప్రోత్సహించే విధంగా ఫ్లెక్సీలు ఎక్కడంటే అక్కడ కడుతున్నాయని వాటిని వెంటనే తొలగించాలని ఆయనను కోరారు. పర్మిషన్ లేకుండా ఏ విధంగా ఫ్లెక్సీలు కడతారని ఆయనను అడిగారు. అలాగే పట్టణంలో కదిరి రోడ్డులో అనుమతులు లేకుండా చర్చి నిర్మిస్తున్నారని వాటిని కూడా వెంటనే తొలగించాలని ఆయనకు తెలిపారు. ఇందుకు స్పందించిన కమిషనర్ అనుమతుల్లేని ఫ్లెక్సీలను వెంటనే తొలగిస్తామని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ కన్వీనర్ భాను ప్రకాష్, అసెంబ్లీ కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకుల లక్ష్మయ్య , విజయలక్ష్మి,చంద్రమోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పవర్ లూమ్ కార్మికులకు 50ఏళ్లకే ఫించన్ అమలు చేయాలి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: చేనేత తో పాటు పవర్ లూమ్ కార్మికులకు 50 సంవత్సరాలకే ఫించన్ అమలు చేయాలని బిజెపి జిల్లా చేనేత సెల్ కన్వీనర్ శిలివేరి వెంకటేశ్వర్లు కోరారు. ఈ విషయమై గురువారం ఆయన స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేతి వృత్తి నేత కార్మికులు కు 50 సంవత్సరాలకు పెన్షన్ ఈ విధానం పవర్ లూమ్ నేత కార్మికులని కూడా పరిగణనలోకి తీసుకుని అమలు చేయాలని కోరారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని గతంలో 3 ఫేస్ విద్యుత్ కనెక్షన్ కలిగిన 5 హెచ్‌పి వరుకు లోడు కలిగిన పవర్ రూమ్ యూనిట్ కు 50% సబ్సిడీ అందించేవారని, ఇప్పుడు 10,534 పవర్ లూమ్ యూనిట్లకు నెలకు 500 యూనిట్ ఉచిత విద్యుత్ ఇవ్వాలని చేనేత మరియు జౌళి శాఖ కమిషనర్ మంగళగిరి వారు ప్రతిపాదించారని వివరించారు. కడప జిల్లాలోని జమ్మలమడుగు, ప్రొద్దుటూరు నియోజకవర్గాలలో సింగల్ ఫేస్ కలిగిన పవర్ లూమ్ మగ్గాలు 4,000 నుండి 5,000 వరుకు పవర్లూమ్ నేత కార్మిక కుటుంబాలు ఉన్నాయని, పవర్ లూమ్ నేత కార్మికుల డిమాండ్ల చేనేత చేతి వృత్తి నేత కార్మికుల కుటుం బాలకు నెలకు 100 నుండి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రతిపాదించారన్నారు. అలాగే పవర్లూమ్ నేత కార్మికుల కుటుంబాలకు కూడా సింగల్ ఫేస్ విద్యుత్ కనెక్షన్ కలిగిన కార్మికుల కుటుంబాలకు కూడా నెలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం అమలు అయ్యేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. కడప జిల్లా చేనేత మరియు జౌళి శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా పవర్లూమ్ నేత కార్మికుల వివరాలు సేకరించి ఈ పథకం అమలు అయ్యేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ విషయాలను చేనేత జౌళి శాఖ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి (ప్రిన్సిపల్ సెక్రెటరీ) వారి దృష్టికి తీసుకొని పోవాలని, పవర్ లూమ్ నేత కార్మికుల 500 ఉచిత విద్యుత్ పథకం అమలు అయ్యేలా విధంగా చర్యలు తీసుకుంటారని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షులు 1 వంకదారి నరేంద్ర రావు, ప్రధాన కార్యదర్శి చెన్నా మోహన్ పాల్గొన్నారు.

## ముద్దనూరులో పెద్ద ఎత్తున నాకాబందీ

### 34 వాహనాలు అదుపులోకి

ముద్దనూరు మేజర్ న్యూస్: ముద్దనూరు పట్టణంలోని ఎస్వి గిరి కాలనీ, ఎల్ ఎం కాంపౌండ్ లలో పోలీసులు పెద్ద ఎత్తున నాకాబంది నీ చేపట్టారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరరావు సూచనల ప్రకారం ముద్దనూరు పట్టణంలోని ఎస్ వి గిరి కాలనీ, ఎల్ ఎం కాంపౌండ్ లలో నాకాబంది కార్యక్రమాన్ని చేపట్టి సరైన పత్రాలు లేని మొత్తం 34 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ముద్దనూరు సిఐ దస్తగిరి తెలిపారు. ఎర్రగుంట్ల సీఐ నరేష్, కొండాపురం సీఐ మహమ్మద్ రఫీ, కొండాపురం ఎస్సై ప్రతాప్ రెడ్డి, ఏ ఎస్ ఐలు, వీరితోపాటు జమ్మలమడుగు సబ్ డివిజన్ పరిధిలోని ముద్దనూరు, ఎర్రగుంట్ల, కొండాపురం పోలీసులు ఈ నాకాబందీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని ముద్దనూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి వివరించారు.



# యుటిఎఫ్ ఉచిత కోచింగ్ డీఎస్సీ అభ్యర్థుల పాలిట వరం

## కడప ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి



కడప మేజర్ న్యూస్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు ఏడు సంవత్సరాల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ని నిర్వహిస్తున్నదని, కేవలం 45 రోజులు మాత్రమే పరీక్షలకు సమయమున్న పరిస్థితులలో డీఎస్సీ అభ్యర్థులు, ఆశావాహులు కోచింగ్ కొరకు వేలాది రూపాయలను వెచ్చిస్తూ, సుదూర ప్రాంతాలకు తరలి వెళ్లాల్సిన అవసరం లేకుండానే కడపలోని యుటిఎఫ్ భవన్లో యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా కోచింగ్ ను నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం పాటుపడుతూ, ఊరి బడిని కాపాడుకుందాం అనే నినాదంతో ముందుకు వెళుతున్న యుటిఎఫ్ ఏలాంటి లాభాపేక్ష లేకుండా నవతరం ప్రభుత్వ ఉపాధ్యాయులను తయారు చేయాలనే సంకల్పంతో ఈ కోచింగ్ ను నిర్వహిస్తున్నదన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల పట్ల వ్యామోహం, మారుతున్న పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వ విద్యా రంగం నానాటికి నిరాధారణకు గురవుతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్య నిరాధారణకు గురైతే పేద, బడుగు, బలహీనవర్గాల వారు ఉచితంగా విద్యనందుకునే అవకాశాన్ని కోల్పోతారన్నారు. విద్య అంగడి సరుకుగా మారుతున్న నేపథ్యంలో ప్రభుత్వ విద్య బలోపేతం కావలసిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. డీఎస్సీ అభ్యర్థులు ప్రణాళికాబద్ధంగా చదివి, ఆత్మస్థైర్యంతో ముందుకు వెళితే అద్భుత ఫలితాలను పొందవచ్చని పేర్కొన్నారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతూ సవాళ్లను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం యుటిఎఫ్ తన వంతు పాత్రను పోషిస్తున్నదన్నారు. ప్రభుత్వ విద్య బలహీనపడడంతోనే సమాజంలో నైతిక విలువలు అడుగంటాయని, నైతిక విలువలు నశించిన సమాజం గురువు స్థానాన్ని సైతం దిగజార్చుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకవర్గాలు విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి క్రమేపి తప్పుకుంటున్నాయని, అందులో భాగంగానే ఇప్పటికే ప్రాథమిక విద్య బలహీన పడుతున్నదని వారు పేర్కొన్నారు. సమాజంలో నశిస్తున్న నైతిక విలువలను కాపాడుకోవాలన్నా, పేద బడుగు బలహీన వర్గాల వారికి నాణ్యమైన విద్య అందాలన్నా ఊరి బడి మనుగడ సాగించాల్సిం దేనన్నారు. విద్య రంగ పరిరక్షణలో భాగంగానే విలువలతో కూడిన ఉపాధ్యాయ తరాన్ని సమాజానికి అందివ్వడం కోసం ఆర్థికంగా వెనుకబడిన డీఎస్సీ అభ్యర్థులకు వెసులుబాటు కల్పించేందుకు తెలుగు రాష్ట్రాల్లో ఉద్దండులైన అధ్యాపకుల చేత డీఎస్సీ ఉచిత కోచింగ్ ను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. డీఎస్సీ ఆశావాహులు తమ కలలను సాకారం చేసుకునేందుకు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగపరుచు కోవాలని వారు కోరారు.



# మట్టి నమూనా సేకరణ

పెండ్లిమర్రి మేజర్ న్యూస్. మండలంలోని రైతు సేవా కేంద్రంలో మట్టి నమూనాలను శాస్త్రీయంగా సేకరించటం జరిగింది. ఒక ఎకరా పొలంలో నేల రంగును బట్టి మూడు నుండి నాలుగు చోట్ల 15 సెంటీమీటర్ల లోతులో సేకరించి నాలుగు భాగాలుగా విభజించి ఎదురెదురు భాగాలను తీసివేసి ఇలా రెండు మూడు సార్లు చేసి వచ్చిన మట్టిని కవర్లో సేకరించి రైతు వివరాలు సేకరించి నమూనాలు భూసార పరీక్షా కేంద్రము ఊటీటుకూరు కడప వారికి పంపాలి. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి జి.పి. ఓబులేసు తెలిపారు. మండలానికి 924 మట్టి నమూనాలను సేకరించాలని ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు రావడం జరిగి ందని ఇప్పటివరకు మండలంలో 324 మట్టి నమూనాలను సేకరించడం జరిగినదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన అధికారి వసంతకుమారి, మరియు రైతులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు నిత్యావసర సరుకుల పంపిణీ

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ విశ్రాంత అధ్యాపకులు సొరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాతృమూర్తి దివంగత సొరెడ్డి నారాయణమ్మ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని, పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్డు లోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో, వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మానవతా సంస్థ చైర్మన్ కొండా రెడ్డి తదితరులు, నారాయణమ్మ చిత్రపటానికి పూలమాలవేసి, నివాళి అర్పించారు. అనంతరం సొరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సమకూర్చిన నిత్యావసర సరుకులను 30 మంది దివ్యాంగుల కుటుంబా లకు పంపిణీ చేశారు. సొరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడైన తన తండ్రి సొరెడ్డి అశ్వర్థనారాయణరెడ్డి స్వాతంత్రోద్యమంలో జైలుశిక్ష అనుభవిస్తున్న కాలంలో, భర్తలేకపోయినా, అకుంఠిత ఆత్మవిశ్వాసంతో, అచంచలమైన దేశభక్తితో తన తల్లి నారాయణమ్మ కష్టపడి పిల్లలను చదివించి విద్యాబుద్ధులు నేర్పి, ఉన్నతస్థాయికి చేర్చి, జీవితమంతా కుటుంబానికి అంకితంచేసి, 98 సంవత్సరాల వయసులో గతఏడాది ఏప్రిల్ 24న మరణించిందని, ఆమె స్మారకార్థం ప్రతియేటా అనాథలకు, వికలాంగులకు సమాజ సేవాకార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి వెంకటసుబ్బయ్య, సునీల్, మానవతాసంస్థ సభ్యులు బండి హరిచంద్రారెడ్డి, విశ్రాంతఅధ్యాపకులు రామసుబ్బారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, భగవద్గీత ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు పుల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులు బూసి రెడ్డి, వెంకట రామిరెడ్డి, సుబ్బారెడ్డి, పద్మావతి, అరుణమ్మ, టెలికం రిటైర్డ్ ఉద్యోగి అంకిరెడ్డి పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల ఉన్మాదం దుర్మార్గం

## మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డుమెంబర్



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ జమ్మూ కాశ్మీర్‌లో అమాయకులైన పర్యాటకులపై విరుచుకుపడి పొట్టన పెట్టుకున్న ఉగ్రమూకల ఉన్మాద చర్యలు దుర్మార్గపూరితమని మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెం బర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోరుమామిళ్లలో ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన భారతదేశంలో ఉగ్రవాదులు చేస్తున్న ఇలాంటి దుశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మనుషుల ప్రాణం విలువ తెలియని ఇలాంటి కిరాతకులను వెతికి ఏరిపారేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉగ్రమూకల తుపాకీ తూటాలకు బలి అయిన వారికి ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబాలకు సానుభూతిని తెలియ జేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుని క్షత గాత్రు లకి ఉన్నత స్థాయి వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. వీలైనంత త్వరగా క్షతగాత్రులందరూ కోలుకోవాలని ఆకాంక్షించారు.




# పదవ తరగతి పరీక్షలలో పాఠశాల స్థాయిలో రికార్డు నెలకొల్పిన రేడియన్స్ హై స్కూల్ విద్యార్థులు

జమ్మలమడుగు మేజర్ న్యూస్: పదవతరగతి పరీక్ష ఫలితాలలో రేడియన్స్ హై స్కూల్ చెందిన మహమ్మద్ హర్షద్ 590, హుస్సేన్ వలి 572, ఫౌజియా565, నాగ విశాలాక్షి 553, ఖదీర్ 534 మార్కులు సాధించారు.ఒక సాధారణ కుటుంబానికి చెందిన విద్యార్థులు చిన్ననాటినుంచే విద్య లో అందరికంటే ముందుండి చురుకుగా ఉంటూ అంచెలంచలుగా తన ప్రతిభా పాటవాలను మెరుగుపరుచుకుంటూ 2024-25 విద్యా సంవత్సరంలో పదోతరగతి ఫలితాలలో రికార్డు స్థాయిలో గత ఫలితాలను అధికమించి పాఠశాలలో నేడు 590 మార్కులను సాధించాడని కరస్పాండెంట్ దస్తగిరి,హెడ్మాస్టర్ హర్షద్ జహాన్ తెలిపారు. 100శాతం మొత్తం విద్యార్థులు అందరూ మంచి మార్కులతో పాస్ అయిన విద్యార్థిని విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోరెడ్డి సుజాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పోరెడ్డి సుజాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోరెడ్డి సుజాత నాలుగవ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని రిజిస్టర్ కార్యాలయం వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు పోరెడ్డి సందీప్ రెడ్డి, పోరెడ్డి ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ పోరెడ్డి సుజాత ఫౌండేషన్ పేరుతో తాము ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పోరెడ్డి నరసింహారెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఫౌండేషన్ తరపున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. కార్య క్రమంలో పోరెడ్డి సుజాత ఫౌండేషన్ సభ్యులు గోనా ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.



# మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ 2025 అవార్డ్ కి ఎన్నికైన బి యస్ నారాయణ రెడ్డి



కలసపాడు మేజర్ న్యూస్ కడప జిల్లా కలసపాడు ఎలాంటి లాభాపేక్ష లేకుండా సేవే పరమావధిగా స్వచ్ఛందంగా గత 30 సంవత్సరాల నుండి ఆధ్యాత్మికంగా సామాజికంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు హైదరాబాదుకు చెందిన అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వారు మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డ్ 2025 కు ఎంపిక చేసినట్లు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమర యోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు తెలిపారు. ఈ అవార్డు ని ఉదయం 10 గంటలకి 27వ తేదీ ఆదివారం ఆనం రోటరీ హాల్ వై జంక్షన్ రాజ మహేంద్రవరం నందు స్థానికంగా ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులచేత మరికొందరు సినీ హీరోయిన్స్ హాస్యనటుల చేతుల మీదుగా అవార్డ్ అందుకోవాల్సి ఉంటుందని తెలిపారు స్వచ్ఛందంగా అనాథశాలలకు అత్యక్రియలు, నిరుపేదలకు భోజనాలు ఏర్పాటు చేయడం, రోడ్ సైడ్ అభాగ్యులకు శుభకార్యాల్లోని మిగులు భోజనాలు అందించడం, చెట్లు నాటుట లాంటి సేవలు చేస్తున్నటువంటి నన్ను మహాత్మ జ్యోతిరావు పూలే ఐకాన్ అవార్డ్ 2025 కు ఎన్నిక చేసిన అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ ఎస్ సరోజినమ్మకి బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు కృతజ్ఞతలు తెలిపారు స్నేహితులు బంధువులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా సభ్యులు నారాయణరెడ్డిని అభినందనలతో ముంచెత్తారు.

# ఉగ్రవాదుల కాల్పుల వెనుక పాకిస్తాన్ కుట్ర

## హిందూ ముస్లింల పేరిట మారణ హోమం సృష్టించేందుకు పన్నాగం

## పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి



పులివెందులఅర్బన్ మేజర్ న్యూస్ భారత పర్యాటకులపై విచ క్షణా రహితంగా కాల్పులు జరిగిన ఘటనలో దాని వెనుక పాకిస్తాన్ హస్తము ఉందని పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పులివెందుల పట్టణంలోని వారి కార్యాలయంలో మాట్లాడుతూ కాశ్మీర్‌లో జరిగిన టెర్రరిస్ట్ దాడిలో దాదాపు 30 మంది యాత్రికులు మరణించడం చాలా బాధాకరం అని అన్నారు. గత 5రోజుల క్రితమే పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ మునీర్ పాకిస్తాన్ ఓవర్సీస్ సమ్మెట్ స్టేట్ మెంట్ చూస్తే భారతదేశాన్ని ఏ విదంగా అస్థిరపర్చాలని కుట్ర కనబడుతుందన్నారు. హిందువులు, ముస్లింలు కలిసి ఉండలేరు అని పాకిస్తాన్ లో అన్న మాటలను ఈరోజు కాశ్మీర్ లో టెర్రరిస్ట్ దాడుల ద్వారా రుజువుచేయాలని చూస్తున్నారన్నారు. కాబట్టి భారతదేశ ప్రజలందరు ఖండించాల్సిన అవసరం వచ్చిం దన్నారు. "బటేంగేతో కటేంగే" అనేది ఇవాలా నిజం అని యాత్రికు లను ఏ మతం అని అడిగి మరి చంపడం ద్వారా హిందూ ముస్లింల మధ్య ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని కుట్ర కనబడుతుందన్నారు. కాబట్టి పాకిస్తాన్ లాంటి శక్తులు మన దేశాన్ని మతాల పేరు మీద విభజించాలని చూస్తున్నారు అన్నారు మృతుల కుటుంబాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాల అండగా నిలబడాలని ఉగ్రవాదం పోరుపై యావత్ భారతదేశం కలిసికట్టుగా పోరాల్సిన అవసరం ఉం దని, భవిష్యత్తులో ఇలాంటి ఘటన జరగకుండా, అమాయక ప్రజల ప్రాణాలు కోల్పోకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.

# జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాదుల దాడి అత్యంత హేయమైన చర్య

## పాకిస్తాన్‌కు గుణపాఠం నేర్పాల్సిందే-ఏబీవీపీ అభిలాష్




కలసపాడు మేజర్ న్యూస్ మంగళవారం జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో చోటుచేసుకున్న ఉగ్రవాదులు దాడి అత్యంత హేయమైనదని ఏబీవీపీ అభిలాష్ అన్నారు.మరో స్విట్జర్లాండ్ గా పిలవబడే పహల్గాంని చూడడానికి వెళ్లిన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణాతి దారుణంగా కాల్చి చంపడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు.భారత దేశ సమగ్రతను విచ్చినం చేయడానికి కొంతమంది దేశద్రోహులు,ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని దేశమంతా ఒక్కటై ఉక్కుపిడికిలితో ఉగ్రవాదాన్ని కుటికవేళ్ళతో పికిలించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ కు గుణపాఠం నేర్పించాలన్నారు. "చవి వాంట్ రివెంజ్" అని డిమాండ్ చేశారు.

# పంచాయతీల అభివృద్ధిలో పంచాయతీ రాజ్ వ్యవస్థ కీలకం

## డిప్యూటీ ఎంపిడిఓ సురేష్ బాబు

చెన్నూరు మేజర్ న్యూస్: గ్రామ పంచాయతీల అభివృద్ధికి పంచాయతీ రాజ్ వ్యవస్థ అత్యంత కీలకమని డిప్యూటీ ఎంపిడిఓ సురేష్ బాబు అన్నారు.జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని చెన్నూరు మేజర్ గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో డిప్యూటీ ఎంపిడిఓ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ రాజ్ వ్యవస్థ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థని ప్రధానంగా మన గ్రామాలకు ఇది వెన్నెముకగా పని చేస్తుందన్నారు.గ్రామ పంచాయతీల అభివృద్ధిలో పంచాయతీ రాజ్ వ్యవస్థ పాత్ర చాలా ముఖ్యమన్నారు. ప్రజాసేవలో పంచాయతీ రాజ్ అనే నినాదంతో ప్రజలకు సేవ చెయాలని పిలుపు ఇచ్చారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ ప్రభుత్వ పనుల్లో స్థానికులు పాల్గొనేలా చేయడానికి గ్రామీణ ప్రజల దైనందిన అవసరాలను పద్ధతిలో తీర్చడానికి పనిచేస్తుందన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో పంచాయతీ రాజ్ దినోత్సవాన్నీ



ఆయా పంచాయతీ కార్యదర్శులు గ్రామసభలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపి చీర్ల సురేష్ యాదవ్, సర్పంచ్ వెంకట సుబ్బయ్య(కళ్యాణ్), పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, అన్ని శాఖల అధికారులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎన్ఐసి క్యాంపుకు ఎంపిక

కడప మేజర్ న్యూస్ కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కె.జాహ్నవి, సి. పావని కర్ణాటక రాష్ట్రంలోని షిమోగా జిల్లాలోని కువేంపు విశ్వవిద్యాలయంలో మే 3 వ తేదీ నుండి 9వ తేదీ వరకు జరగబోయే నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపుకు ఎంపిక కావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. సలీం బాషా తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు విద్య అభ్యసించడంతో పాటు ఎన్ఎస్ఎస్‌లో వాలంటీర్లుగా ఉంటూ అనేక సేవా కార్యక్రమాలలో పాలుపంచు కుంటున్నారని చెప్పడం జరిగింది. తమ కళాశాల వాలంటీర్లు జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో జరిగే అనేక కార్యక్రమాలలో పాల్గొంటున్నారని, అందులో భాగంగానే ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రంలో జరగబోయే జాతీయ సమైక్యత క్యాంపుకు (ఎన్ ఐ సి) ఎంపిక కావడం జరిగిందని, ఈ సందర్భంగా ఎన్ఐసీ క్యాంపుకు ఎంపికైన ఇద్దరు వాలంటీర్లను ప్రిన్సిపల్ అభినందించడం జరిగినది. జాతీయస్థాయిలో జరిగే నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపుకు హాజరు కావడం వల్ల, తమ కళాశాల విద్యార్థులు దేశంలోని అన్ని రాష్ట్రాల విద్యార్థులతో కలిసి మెలిసి ఉండే అవకాశం ఉంటుందని, వివిధ రాష్ట్రాల యొక్క సంస్కృతి సాంప్రదాయాలను తెలుసుకునే అవకాశం తమ కళాశాల విద్యార్థులకు రావడమే కాకుండా, తమ కళాశాల విద్యార్థులు నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపులో చూపే ప్రతిభ వల్ల తమ కళాశాల యొక్క యొక్క పేరు ప్రతిష్టలు జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపును తీసుకురావడం జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు.

# పహల్గామ్ ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పహల్గామ్ ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య అని ఐ.ఎం.ఏ అధ్యక్షులు డాక్టర్ త్యాగరాజరెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాయి ప్రసాద్, కోశాధికారి డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. పహల్గామ్ లో అమాయక పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని వారు తీవ్రంగా ఖండించారు. పరమత సహనం నేర్పలేని ఏ మతమైన, ఏ దేవుడైనా ఉగ్రవాదే అన్నారు. దేవుని పేరుతో నిస్సహాయులను చంపమని ఏ దేవుడు చెప్పలేదని వివరించారు. దాడికి ముందు కతిమా చదవమని బలవంతం చేసి వారి మతాన్ని తెలుసుకొని కాల్పులు జరపడం చాలా హేయమైన చర్య అన్నారు.

# నేడు మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ ఒపెన్ ఫోరమ్

-ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ప్రొద్దుటూరు పురపాలక సంఘ కార్యక్రమంలో పట్టణ ప్రణాళికా విభాగం ఆధ్వర్యంలో నేడు టౌన్ ప్లానింగ్ ఒపెన్ ఫోరమ్ నిర్వహిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి శుక్రవారం ది డైరెక్టర్ ఆఫ్ టౌన్, కంట్రీ ప్లానింగ్, గవర్నమెంట్ ఆఫ్ ఏ.పి వారి ఉత్తర్వుల మేరకు ఈ టౌన్ ప్లానింగ్ ఒపెన్ ఫోరమ్ ఉదయం 10.00 గంటల నుంచి 12.00 గంటల వరకు నిర్వహించబడుతుందని వివరించారు. కావున నేటి కార్యక్రమంలో భవన నిర్మాణదారులు, లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్, డెవలపర్స్, బిల్డర్స్ బిల్డింగ్ అనుమతులపై సందేహాలు మరియు సమస్యలు ఉన్న ఒపెన్ ఫోరమ్ నందు సంప్రదించాలని తెలిపారు.

# 28 నుండి మే 11 వరకు సమ్మర్ కల్చరల్ క్యాంప్



పొద్దుటూరు, మేజర్ న్యూస్: ఏప్రిల్ 28 నుండి మే 11వరకు ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో సమ్మర్ కల్చరల్ క్యాంప్ నిర్వహిస్తున్నామని ఇస్కాన్ ప్రతినిధులు శబరీష్, రామ్మోహన్ తెలిపారు. గురువారం వారు స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఈ విషయమై విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 6,7,8,9 తరగతుల విద్యార్థిని విద్యార్థులకు 500 రూపాయల ప్రవేశ రుసుముతో గోపాల్ -ఇ-స్కూల్ సమ్మర్ కల్చరల్ క్యాంప్ నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా భగవద్గీత శ్లోకాలు, అర్థాలు, నీతి కథలు, ధ్యానం, క్రీడలు, నృత్యం నేర్పబడునని రోజు ఉదయం 9.45 నుండి 12 గంటల వరకు స్థానిక కూరగాయల మార్కెట్ సమీపంలోని ఇస్కాన్ మందిరంలో నిర్వహిస్తున్నామని వివరించారు. అదేవిధంగా పాల్గొన్న ప్రతి విద్యార్థికి మే 10వ తేదీన పరీక్ష నిర్వహించి, సమాన మార్కులు వస్తే లక్కీ డ్రా ద్వారా విజేతను ఎంపిక చేసి 11వ తేదీన ప్రథమ బహుమతి 10,000, ద్వితీయ బహుమతి 5000, తృతీయ బహుమతి 2,500, 10 కన్సొలేషన్ బహుమతులు అందిస్తామని తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఖరీఫ్ ప్రణాళిక 2025 -26 పై మండల స్థాయి సమావేశం

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల మండల వెలుగు ఆఫీస్‌లో ప్రకృతి వ్యవసాయ, వెలుగు, వ్యవసాయ శాఖ సిబ్బందితో కలిసి సమన్వయ మీటింగ్‌లో మండలం వ్యవసాయ అధికారి నాగలక్ష్మి మాట్లాడుతూ రసాయనాలు పురుగుమందులు విచ్చ లవిడిగా వాడటం ద్వారా వాతావరణం కలుషితమై మనం తీసుకుంటున్న నీరు గాలి చెడిపోయాయి వాటితో మన ఆరోగ్యాలు దెబ్బతినిపోవడం క్యాన్సర్,గుండె జబ్బులు, గర్భకోశ వ్యాధులు, వస్తున్నాయి ప్రకృతి వ్యవసాయం ప్రతి ఒక్కరు పాటించాలని అన్నారు. వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ గురు రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ప్రకృతి వ్యవసాయని ప్రోత్సహించి కిచెన్ గార్డెన్స్ వేసుకోవాలని మంచి ఆరోగ్యమైన ఆహారాన్ని అందరికీ అందించాలని ఈ ఖరీఫ్ ప్రణాళికలు రూపొందించాలి అన్నారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,ఆర్ ఎస్ కె ఇంచార్జ్ కలిసి ఈ పంటలో, మట్టి పరీక్షలో పాల్గొని కలిసి కెపిపి చెయ్యాలని తెలియజేసారు.మండల అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గురు రాజు మాట్లాడుతూ ఏపిసిఎన్ఎస్ సిబ్బందితో విఓఏ, సిసిలు కలిసి ఖరీఫ్ ప్రణాళిక చెయ్యాలని, ఎలాంటి ఇబ్బంది ఉన్న తెలియజేయ్యాలని తెలియజేసారు. ఏపిసిఎన్ఎఫ్ మాస్టర్ ట్రైనర్ భాస్కర్‌రెడ్డి మాట్లా డుతూ జిల్లా అధికారుల ఆదేశాల ప్రకారం మండలంలో కెఏపిలో భాగంగా




పిఎండిఎస్, విత్తన గుళికలు తయారు, మోడల్స్, ఏ గ్రేడ్, ఏటిఎం మోడల్స్ గూర్చి తెలియజేసారు. నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎక్కువ అరటి ఉన్న ఈ మండలంలో ఏక పంటలు లేకుండా పలు పంట లు వేసుకోవాలి ప్రధాన పంటలో వచ్చే ఖర్చును ఈ పంటలు తీసుకోవచ్చని అరటి చుట్టూ అవిస దట్టంగా వేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ రామ్మోహన్ నాయుడు,జయ నాయక్, విఓఏలు, ఆర్ఎస్ కె ఇంచార్జిలు, ఏపిసిఎన్ఎఫ్ సిబ్బంది, సిసిలు, ఏఈఓలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఉత్తమరైతులు పాల్గొన్నారు.

# బండలాగుడు పోటీలను ప్రారంభించిన బీటెక్ రవి

## అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు బీటెక్ రవి





సింహాద్రిపురం మేజర్ న్యూస్ పులివెందుల నియోజక వర్గం సింహాద్రిపురం మండలంలోని అంకాలమ్మ గూడురు గ్రామంలో అంకాలమ్మ తల్లీ తిరుణాల సందర్భంగా బండలాగుడు పోటీలను పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బీటెక్ రవి) ప్రారంభించారు. ఈ కార్యక్రమాల భాగంగా ఆలయ నిర్వాహకులు ఆహ్వానం మేరకు గురువారం పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బీటెక్ రవి) ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ అంకాలమ్మ తల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి ని ఆలయ కమిటీ సభ్యులు గ్రామ టీడీపీ నాయకులు మేళా తాళాలతో ఘన స్వాగతం పలికారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బండలాగుడు పోటీలను బీటెక్ రవి ప్రారంభించారు. అనంతరం బీటెక్ రవి మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిభింబించేలా బండలాగుడు పోటీలు నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. రైతులందరు రాజీకియాలతో సంబంధం లేకుండా ఈ పోటీలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేతలు వెంపల్లె మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి ,తొండూరు మండల పరిశీలకుడు మారెడ్డి జయ భరత్ రెడ్డి ,పులివెందుల మాజీ టీడీపీ పట్టణ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి వేముల మండల టీడీపీ నాయకుడు అంకిరెడ్డి , అంకాలమ్మ గూడురు టీడీపీ నాయకులు, అమర్నాథ్ రెడ్డి, అంకిరెడ్డి, బాబు రెడ్డి, సాంబశివరెడ్డి,శివ మోహన్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, సదాశివ రెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఆలయ కమిటీ చైర్మన్ సోమా కొండారెడ్డి ,సభ్యులు పాల్గొన్నారు..



# విద్యతోనే అభివృద్ధి

## ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి


ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: విద్య తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. మండలంలోని చెన్నమరాజు పల్లె గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ చెన్నమరాజు పల్లె గ్రామం నందు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రోడ్డు మీద ఇబ్బందికరంగా ఉన్న సమయంలో గ్రామస్తుల వినతి మేరకు ఇక్కడ మంచి వాతావరణంలో ఈ పాఠశాలను నిర్మించామని తెలిపారు. విద్యార్థులందరూ ఇటువంటి మంచి వాతావరణంలో ఉన్న ఈ పాఠశాలలో బాగా చదువుకొని ఉపాధ్యాయులకు, తల్లి తండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి ఒక్కరూ ఎంతో విజ్ఞానం, నైపుణ్యం కలిగిన ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చదివించాలని, ప్రవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులతో పోలిస్తే నిష్ణాతులు కాదన్నారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థిని రాజు వారి లావణ్య రెజ్లింగ్ పోటీలలో జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించినందుకు చిన్నారిని సన్మానించారు. కాగా పాఠశాల వచ్చే విద్యా సంవత్సరం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా అప్ గ్రేడ్ సాధించిందని ఎంఈఓ సావిత్రమ్మ తెలిపారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నంద్యాల రాఘవ రెడ్డి, ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు వరుణ్ కుమార్ రెడ్డి, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ రాజు వారి వెంకట సుబ్బయ్య, రాజు వారి బలరాముడు, హౌసింగ్ ఎంప్లాయీస్ సొసైటీ ప్రెసిడెంట్ ఈశ్వర రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, ఎన్జీవో ప్రెసిడెంట్ రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టపాసుల దుకాణదారులు అప్రమత్తంగా ఉండాలి: తహసీల్దార్



చెన్నూరు మేజర్ న్యూస్: వేసవిని దృష్టిలో పెట్టుకుని టపాసుల దుకాణ యాజమానులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సరస్వతీ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చెన్నూరులోని టపాసుల దుకాణాలను గురువారం అగ్నిమాపక శాఖ అధికారి, పోలీసులతో కలిసి తహసీల్దార్ పరిశీలించారు. ఈ సందర్బంగా ఆమె యాజమానులతో మాట్లాడుతూ అధిక ఎండలను దృష్టిలో పెట్టుకొని ప్రమాదాలు సంభవించకుండా దుకాణ యజమానులు అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భద్రతకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏదైనా ప్రమాదం సంబవించినప్పుడు నష్ట నివారణకు తీసుకోవాల్సిన ఏర్పాట్ల గురించి దుకాణ యాజనులను ఆమె వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అర్ ఐ కౌశిక్, అగ్నిమాపక శాఖ అధికారి బక్కి రెడ్డి, కార్మిక అధికారి శ్రీనివాసులు రెడ్డి, ఏఎస్ఐ జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

# మంత్రి కొండపల్లిని సన్మానించిన హరిప్రసాద్



కడప రూరల్ మేజర్ న్యూస్: కడప రోడ్లు, భవనాల అతిథి గృహంలో విడిది చేసిన రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసులు ను గురువారం టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ కలిసి దృశ్యాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం టిడిపి నేతలతో కలిసి పరిశ్రమల ఆవశ్యకత పై మంత్రితో చర్చించారు.

# ఆలయ భూములు కౌలుకు వేలం

## రూ. 9.50 లక్షల ఆదాయం



రాజుపాళెం,మేజర్ న్యూస్: టంగుటూరు గ్రామంలో వెలిసి ఉన్న పురాతన శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానం భూముల కౌలుకు వేలం ద్వారా రూ9.50 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో కె రామచంద్రచార్యులు తెలిపారు గురువారం సదరు ఆలయం మండపంలోబహిరంగ వేలం పాట నిర్వహించారు టంగుటూరు గ్రామం పొలంలోని 178.59 ఎకరాల భూమిని ఒక ఏడాది పాటు కౌలుకు సాగు చేసుకునేందుకు వేలం నిర్వహించగా ఈ ఆదాయం వచ్చిందన్నారు దేవాదాయ శాఖ ప్రొద్దుటూరు డివిజన్ ఇన్స్పెక్టర్ ఏ కిరణ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో ఈ వేలం జరిగిందన్నారు గత ఏడాది నిర్వహించిన భూముల కౌలు వేలంకంటే ప్రస్తుతం నిర్వహించిన వేలంపాటలో అదనంగా ఒక లక్ష దేవస్థానానికి ఆదాయం వచ్చిందన్నారు ఈ వేలం పాటలో 56 మంది పటాదారులు ఒక్కొక్కరురూ10 వేలు ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొన్నారు 35 మంది పటాదారులు భూముల కౌలుకు దక్కించుకున్నారన్నారు వేలంపాటలో కౌలుకు భూములు రాని పటాదారుల ధరావత్తు సొమ్మును వెనక్కి ఇవ్వడం జరిగిందన్నారు భూముల కౌలు బహిరంగవేలం పాట కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ రంగేశ్ రెడ్డి సిబ్బంది పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు

# రూ. 65 లక్షల వ్యయంతో నిర్మించిన కోనేరును ప్రారంభించిన ఎంపీ అవినాష్ రెడ్డి

## సాంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో ఎంపీకి ఘన స్వాగతం పలికిన వేదపండితులు






పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోని రింగ్రోడ్డు సమీపంలో ఉన్న రంగనాథ స్వామి దేవస్థానంలో నూతనంగా 65 లక్షల వ్యయంతో నిర్మించిన కోనేరును ఎంపీ అవినాష్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో రమణ వేద పండితులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు రాజేష్ స్వామి కోనేరు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కోనేరును ఎంపీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో పురాతనమైన దేవాలయంలో కోనేటి కొరత ఉందనిమాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి 65 లక్షల రూపాయలు పైన శాంక్షన్ చేయించి కోనేరులకు నిధులు విడుదల చేయించారన్నారు. ఈ కోనేరు ఉండడంవల్ల భక్తులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రాంతాల నుండి స్వామివారికి తల లీలాలు ఇచ్చేవారు తల లీలలు ఇచ్చి ఈ కోనేటిలో స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకుంటే ఎంతో పుణ్యం వస్తుందని భక్తుల నమ్మకం అన్నారు. అందులో భాగంగానే ఈ కోనేరును నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మాజీ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ ప్రసాద్, కౌన్సిలర్లు కోడి రమణ, కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, బ్రాహ్మణపల్లి మహేశ్వర్ రెడ్డి, లక్ష్మీ భార్గవి, అంబక పల్లె బాబు రెడ్డి, కోళ్ల భాస్కర్, మాధవాచారి, పద్మనాభ రెడ్డి, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడిలోనే విద్యార్థులను చేర్పిద్దాం

### యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్




కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండల పరిధిలోని పుల్లారెడ్డి పల్లె మరియు కలసపాడు గ్రామాలలో మీ పిల్లలను ప్రభుత్వ బడులలోనే చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరుతూ కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ కలసపాడు మండల అధ్యక్షుడు బాల ఓబయ్య మాట్లాడుతూప్రభుత్వ బడిలో చదివే విద్యార్థులు అన్ని రకాలుగా రాణించగలరు అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుంది అన్నారు. ప్రభుత్వ బడి లేకపోతే పేద బడుగు బలహీన వర్గాలకు విద్య అందదన్నారు. ప్రభుత్వ బడులకు పొంచి యున్న ప్రమాదాన్ని తల్లిదండ్రులు గుర్తించి ఊరి బడిని కాపాడుకునేందుకు తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించడం ద్వారా ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు పాటు పడిన వారమవుతాం . ఈ కార్యక్రమంలో యు టిఎఫ్ జిల్లా కార్యదర్శులు అయినటువంటి ఈరి బాలజోజి, కమలాపురం ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి సుమనయ్య, ప్రధాన సలహాదారుడు టి. జయ రాములు, ఆవులూ రిగురయ్య తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్ర శిక్ష సహాయ మానిటరింగ్ అధికారి విజయభాస్కరుడుకు ఘన సన్మానం

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘంలో ఉంటూ విశేష సేవలు అందించి ఇటీవల జిల్లా సమగ్ర శిక్ష సహాయ మానిటరింగ్ అధికారి విజయభాస్కరుడు అభినందన సభ పోరమామిళ్ల మండల శాఖ అధ్యక్షులు శ్రీ కె. పుల్లయ్య అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్టీయూ సంఘం లో ఉంటూ విశేష సేవలందించి,సమగ్ర శిక్ష కడప నందు సహాయ మానిటరింగ్ అధికారి గా మన ప్రాంత వాసి బాధ్యతలు నిర్వహించటం చాలా సంతోషంచదగ్గ విషయమని తెలియజేశారు. ఏ విషయమైన నిర్మొహమా టంగా చెప్పేటటువంటి వ్యక్తి అని, ఇలాంటి వ్యక్తులువిద్యా శాఖ లో ఉండటం చాలా అరుదుగా ఉంటారన్నారు. సన్మాన గ్రహీత విజయభాస్కరుడు మా ట్లాడుతూ నేను సమగ్ర శిక్షలో ఉన్నంతకాలము మీకు ఏ సహాయసహకారాలు కావాలన్న పూర్తిగా అందిస్తానని, పాఠశాల అభివృద్ధికి తోడ్పడతానని తెలియజేస్తూ, మన ప్రభుత్వ పాఠశాల లకు వచ్చే పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలని తెలిపారు.ప్రభుత్వం నుండి ఉచితముగా అందించే ప్రతీ ఒక్కటీ, ప్రతి విద్యార్థికి సరైన సమయంలో అందించడానికి కృషి చేస్తామని, మనమందరము కలసి రాబోయే విద్యా సంవత్సరం లో ప్రభుత్వ బడులలో ఎక్కువ మంది విద్యార్థులను చేర్పించి, ప్రభుత్వ పాఠశాలలను కాపాడు కోవలసిన బాధ్యత మన అందరి పైనా ఉన్నదని తెలియజేశారు.అనంతరం గజమాల, శాలువా, బహుమతితో ఘనం గా సన్మనించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆదరణ ప్రధాన కార్య



దర్శి రమణారెడ్డి,రాష్ట్ర సిపిఎస్ కమిటీ కన్వీనర్ సుబ్రహ్మణ్యం , రాష్ట్ర కౌన్సిలర్ ఓ చంద్ర ఆర్సి రెడ్డి ఎస్టీయూ సీనియర్ నాయకులు బి బాలరాజు ఒక చంద్రశేఖర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీ ఏం శేఖర్ బాబు శ్రీహరి పుల్లారెడ్డి గారు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్ వి సత్యనారాయణ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ జి శ్రీనివాసులు,రాజగోపాల్ రెడ్డి రీజినల్ కన్వీనర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు బి.యమ్.షరీఫ్ హెచ్ఎం కొండిశెట్టి ఇన్చార్జి హెచ్ఎంసి టి.జయరాములు, అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఎం.రవీంద్ర బాబు, వి. వి. నారాయణ, ఆర్థి కార్యదర్శి బి. భాష , లక్ష్మీదేవి,ఎస్ గౌసున్నిసా యస్. జాపర్, యమ్. గురయ్య, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

## పహల్గాన్ దాడుల ఉగ్రవాదులకు ఉరి శిక్ష వేయాలి

### ఉగ్రవాద చర్యలను ఖండిస్తూ ప్రజాసంఘాల కొవ్వొత్తుల ర్యాలీ

### దేశ సరిహద్దు ప్రాంతాల్లో శాంతియుత వాతావరణం కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలి

### (సిపిఎం) ప్రజాసంఘాల ఐక్యవేదిక డిమాండ్

**బద్వేల్, మేజర్‌న్యూస్ :** కాశ్మీర్ పహల్గాన్ పర్యాటక ప్రాంతంలో పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలు చేసిన దాడులను ఖండిస్తూ (సిపిఎం) అనుబంధ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక నాలుగు రోడ్ల సెంటర్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ప్రజాసంఘాల కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు దేశంలో శాంతిని నెలకొల్పాలని ఉగ్రవాద సంస్థలను రూపుమాపాలని, దాడు లకు పాల్పడి అమాయక ప్రాణాలు తీసిన నిందితులకు ఉరిశిక్ష విధించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి కె.శ్రీను మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని పహల్గావ్ పర్యాటక ప్రాంతంలో టూరిస్టులపై ఉగ్రవాదులు కాల్పుల జరిపి 28 మంది అమాయకులను పొట్టనపెట్టుకున్నారు. ఈ సంఘటనను పిరికిపందా చర్యగా అభివర్ణిస్తూ తీవ్రంగా ఖండించారు.ఉగ్రవాదుల కాల్పులలో అసువులుబాసిన, నేలకొరిగిన భారత ముద్దు బిడ్డలకు కన్నీటి నివాళులు అర్పిస్తూ ప్రగాడ శ్రద్ధాంజలి సంతాపం ప్రకటించారు. క్షతగాత్రులు, స్వల్పంగా గాయపడ్డ వారు, తీవ్రంగా గాయపడ్డా వారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరారు. మృతి చెందినకుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ.. అక్కడ తిరిగి మా మూలు పరిస్థితులు ఏర్పడాలని అందుకు అందరూ సహకరించాలని సంయ మనంతో సామరస్యపూర్వకంగా సోదరభావంతో మెలగాలని అన్నారు మృతి చెందిన కుటుంబాలకు భారత ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికి 5 కోట్ల రూపాయలు ఆర్థిక సాయం అందించి ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు ముష్కరులను పట్టుకొని కులము, మతము , భేదం లేకుం డా ఉరిశిక్ష వేయాలన్నారు,భారత ప్రభుత్వం ఉగ్రవాదులను ఏరివేతలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా మరియు అశ్రద్ధగా నడుచుకోకుండా ఉక్కుపాదం



మోపాలని, అన్నారు భారతదేశంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పై ఉన్నదని, ఇలాంటి సంఘటనలను భారతదేశ ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలన్నారు, ఉగ్రవాదులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దెబ్బకు దెబ్బ తీసి సరైన గుణపాఠం నేర్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం ఆవాజ్ జిల్లా అధ్యక్షులు పటాన్ చాంద్ భాషా, పట్టణ అధ్యక్షులు షేక్ అన్వర్ భాష, పట్టణ నాయకులు ఖాజాగౌస్, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబు, పట్టణ నాయకులు ఎస్. జి నాగార్జున, కె.శివకుమార్, డి. హరి, జి. రాజగోపాల్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం. చిన్ని, పట్టణ అధ్యక్షులు ఎస్.ఎం షరీఫ్, పట్టణ నాయకులు షేక్ ఫాతిమా,ఐద్వా మహిళా సంఘం పట్టణ నాయకురాళ్లు పి. మోక్షమ్మ, షేక్ మస్తాన్ బీ, షేక్ కైరోన్ బీ,ఫాతిమానాగరత్నమ్మ, చేతి వృత్తిదారుల సం ఘం పట్టణ నాయకులు చెప్పలి సుబ్బరాయుడు,గంప సుబ్బరాయుడు, విక లాంగుల సంఘం పట్టణ నాయకులు వెంకటపతి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


## ప్రారంభమైన అటవీ పునరుద్ధరణ ప్రాజెక్ట్

### డిఎఫ్ఓ వినీత్ చేతుల మీదుగా ప్రారంభం

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ (టీ) అటవీ విభాగం ఆధ్వర్యంలో రాజీవ్ స్మృతి వనంలో కడప స్థానిక అటవీ పునరుద్ధరణ ప్రాజెక్ట్ ప్రా రంభోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ వినీత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కడప మరియు సిద్ధాత్ మండలాల పరిసర గ్రామాల ప్రజలు, అటవీశాఖ సిబ్బంది, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కడప మరియు సిద్ధాత్ అటవీ పరిధుల ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీ వినీత్ మాట్లాడుతూ, స్థానిక జాతి చెట్లను అటవీ ప్రాంతాల్లో మరియు ఇతర ప్రదేశాల్లో అభివృద్ధి చేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. అడవి జంతు వుల రక్షణపై దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. అట వీ సంరక్షణలో భాగంగా నర్సరీల ఏర్పాటుపై కూడా దృష్టి సారించాలని, నాణ్య మైన మొక్కలు ఉత్పత్తి చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని వివరించారు. వర్మీ కంపోస్ట్ (ఎరువు) తయారీ విధానాన్ని కూడా ప్రజలకు వివ రించబడింది. ఇది మొక్కల పెంపకంలో ముఖ్యమైన పాత్ర పోషించనుందని అధి కారులు పేర్కొన్నారు.సమావేశంలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, అటవీ శాఖ సిబ్బంది తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. స్థానికంగా స్థానిక జాతి వృక్షాల పెంపకం పట్ల ప్రజల్లో చైతన్యం కలిగించాల్సిన అవసరాన్ని తెలియజే శారు. ఈ కార్యక్రమం స్థానిక గ్రామాల ప్రజల్లో అటవీ సంరక్షణపై అవగాహన పెంచడంలో మైలురాయిగా నిలిచింది.

## కందుకూరి పురస్కార గ్రహీత'మూల'కు సత్కారం

### సిద్దార్థ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరెస్పాండెంట్ యస్ లక్ష్మయ్య



కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్: సాహిత్య రంగంలో, నాటక రంగంలో బహు ముఖ ప్రతిభను కనపరుస్తున్న ఆచార్య మూల మల్లికార్జున రెడ్డికీ ప్రొద్దుటూరు చదువుల సాహిత్య కళా వేదిక వారు 'నటభూషణ బిరుదు", ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలన చిత్ర టీవీ, నాటక రంగ అభివృద్ధి సంస్థ తెలుగు నాటక రంగ దినోత్సవ సందర్భంగా కందుకూరి పురస్కారాన్ని అందజేయడం అభినందనీయమని కడప స్థానిక మోచంపేట సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ యస్.లక్ష్మయ్య అన్నారు. ఈ సందర్భంగా గురువారం కడప సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మల్లికార్జున రెడ్డిని ఘనంగా సత్కరించారు. స్కూలు కరస్పాండెంట్ లక్ష్మయ్య మాట్లాడుతూ ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి రచయితగా, నాటక కర్తగా, నటునిగా, నాటక దర్శకునిగా ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని, యోగి వేమన విశ్వవిద్యా లయంలో నాటక విభాగానికి ఆయన చేసిన కృషివల్లే ఈరోజు జిల్లాలో ఎంతో మంది రంగస్థల కళాకారులుగా తమ ప్రతిభను చాటుకుంటున్నారని, విశ్వవి ద్యాలయంలో కూచిపూడి, కర్ణాటక సంగీతం, కీబోర్డు కోర్సులు రావడానికి 'మూలే 'మూల కారణమని అన్నారు.

## ఘనంగా శ్లోకా పాఠశాల 8వ వార్షికోత్సవం



**వేంపల్లి, మేజర్ న్యూస్:** వేంపల్లి శ్లోకా పాఠశాల 8వ వార్షికోత్సవ వేడుకలు ఘ నంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ బండి నవనీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యా ర్థులకు ఉపన్యాసం, వివిధ సాం స్కృతిక కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తులసి రెడ్డి,టిడిపి కడప పార్లమెంట్ ఇన్చార్జి భూపేష్ రెడ్డి వేంపల్లి జెడ్పిటిసి రవికుమార్ రెడ్డి వేంపల్లి సర్పంచ్ శ్రీని వాసులు ఇడుపులపాయ ట్రిపుల్ ఐటి ఏవో రవికుమార్ విష్ణువర్ధన్ రెడ్డి మాజీ ఎంఈఓ వీరారెడ్డి లు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యదితిగా హాజరైన పలు వురు విద్యార్థులను చదువుతో పాటు ఇతర అన్ని రంగాల్లో తీర్చిదిద్ది వారి బంగా రు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు కృషి చేయడం అభినందనీయమని వారు అన్నారు. నేటి చిన్నారులే రేపటి పౌరులున్నారు 8 ఏళ్లుగా విద్యార్థులకు తన వంతుగా విద్యానందిస్తూ, తక్కువ పిజులతో పేద విద్యార్థులను ప్రోత్సహిస్తున్న కరస్పాండెంట్ నవనీశ్వర్ రెడ్డినీ అభినందించారు.విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలన్నారు.అనంతరం హాజరైన పలువురుకి శాలువాలతో ఘనంగా సన్మానించి,మేమేంటో లు అందజేశారు.ఉదయం నుండి సాయంత్రం వరకూ విద్యాపరమైన అంశాలపై డ్రామా, స్కిట్, నృత్య రూపకాల ద్వారా విద్యార్థులు చేసిన ప్రదర్శనలు తల్లిదండ్రులను ఎంతో ఆకట్టుకున్నాయి

## ముస్లింలలో నా ప్రతిష్టను దెబ్బ తీసేవారికి చర్యలు తీసుకోండి

### సీఐకి వినతి అందించిన స్టేట్ హజ్ కమిటీ నెంబర్ మహబూబ్ బాషా



**పులివెందుల అర్బన్,మేజర్‌న్యూస్:** ముస్లిం సోదరులలో నా ప్రతిష్టను దెబ్బతీసే విధంగా ఒక వ్యక్తి 9573 5218 21 నెం బర్లతో నా ఇమేజును డామేజ్ చేస్తున్నారని పులివెందుల అర్బన్ సిఐ కి స్టేట్ హస్ కమిటీ నెంబర్ మహబూబ్ బాషా గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో చాలాకాలంగా రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతి నిధిగా ఉన్నానని, కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చాక నా సేవలు గుర్తించి స్టేట్ హజ్ కమిటీ నెంబర్ గా నియమించడం జరిగిందన్నారు. పై నెంబర్ ఉన్న వాట్సఅప్ డీపీలో జైశ్రీరామ్ అని పెట్టి ముస్లింల సోదరులలో నా ఇమేజ్ను డామేజ్ చేస్తున్నారన్నారు. ఈ నెంబర్ గల వ్యక్తిపై తగు చర్యలు తీసుకోవా లని సిఐ చాంద్ బాషాకువినతిపత్రం ఇవ్వడం కూడా జరిగిందన్నారు. నా ఫోన్ నెంబర్ కు ఈ నెంబర్కు ఒక అంకె తేడా ఉంది అన్నారు. ఇది గమనించిన మైనార్టీ పరుక్ బాషా నాకు శర్వాణిలో తెలియజేయడం జరిగిందన్నారు. వెంటనే ఆ వ్యక్తిని పట్టుకొని చర్యలు తీసుకోవాలని సిఐ చాంద్ భాషను కోరారు.

# పెన్షన్ సవరణ బిల్లు ఆమోదం దుర్మార్గపు చర్య

## పింఛనుదారులపై కుట్రలు పన్నుతున్న ఎన్డిఏ ప్రభుత్వం - ఎస్టీయు మాజీ ఎమ్మెల్యే కత్తి నరసింహారెడ్డి

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** పెన్షన్ సవరణ బిల్లు ఆమోదం దుర్మార్గపు చర్య అని మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం వేంపల్లి లో ఎస్ టి యు రీజియన్ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఒకపక్క దేశమంతటా పాత పెన్షన్ అమలుకు ఉద్యోగుల అంతా కలిసి పోరాటం చేస్తుంటే ఇవేవీ పట్టని కేంద్రప్రభుత్వం పాత పింఛన్ దారులకు హాని చేసేలా పెన్షన్ సవరణ బిల్లు పేరిట 2025-2026 ఆర్థిక బిల్లులో భాగంగా మార్చి25వ తేదీన గుట్టు చప్పుడు కాకుండా లోక్ సభ చేత ఆమోదింప చేసిందని అన్నారు. ఈ బిల్లును త్వరలోనే రాజ్యసభ కూడా ఆమోదిస్తే తర్వాత రాష్ట్రపతి సంతకంతో ఇది చట్టంగా మారనుందని ఈరకంగా ఎన్నికైన ప్రజాప్రభుత్వాలే వేతన జీవులు పట్ల ఇంత కర్కశంగా వ్యవహరించడం తమను ఎంతో ఆందోళనకు గురి చేస్తుందని తెలిపారు.అనంతరం ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షుడు సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలని,వివాద రహితంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా %ాుఖ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ రెడ్డి గారు మాట్లాడుతూ పెన్షన్ అనేది ఉద్యోగి హక్కుఅని చివరి దశలో ఒక సామాజిక భద్రతా పథకంఅని అటువంటి పెన్షన్ తొలగింపునకు ప్రభుత్వాలు కుట్రలు చేయరాదని లోగడ సుప్రీంకోర్టు ఎన్నోసార్లు ప్రభుత్వాలను ఆదేశించినా కుటిల నీతితో దుర్మార్గపు ప్రభుత్వాలు పెడచెవిన పెడుతున్నాయని ఆయన అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెన్షన్ సవరణ బిల్లు అమలులోకి వస్తే పదవీ విరమణ తేదీ ఆధారంగా పించినధారులు రెండు వర్గాలు అవుతారని వేతన సవరణ కమీషన్ అమలు తేదీ తర్వాత పదవీ విరమణ చెందిన వారికే కొత్త వేతన సవరణ ప్రయోజనాలు వర్తిస్తాయని ముందు పదవి విరమణ చేసిన వారికి పదవీ విరమణ ప్రయోజనాలు వర్తించవని




దీనివల్ల పింఛనుధారులు ఎంతగానో నష్టపోనున్నారని దేశంలో ఉన్న ఉద్యోగులు అందరూ సిపిఎస్ రద్దుకు ఉద్యమాలు చేస్తుంటే ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం పాత పింఛను పొందే వారికే ఎసరు పెట్టేలా వ్యవహరించడం చేయడం ఎన్డీఏ ప్రభుత్వానికి తగదని పాలక వర్గాన్ని దుయ్య బట్టారు. ఈ సవరణ బిల్లును అమలు చేయడానికి వివధ రాష్టాలు పోటీ పడతాయని తద్వారా మన రాష్ట్రంలో కూడా భాగస్వామ్య ప్రభుత్వం ఉన్నది కాబట్టి మన రాష్టంలో వెంటనే అమలు చేస్తారని దీని వలన లక్షలాది పింఛనుధారులు నష్టపోనున్నారని ఒకపక్క కార్పోరేటర్లకు అన్ని రకాల ఉపశమనాలు కల్పిస్తూ లక్షల కోట్లు మాఫీ చేస్తూ వేతన జీవులు పట్ల మాత్రం దుర్మార్గపు ఆలోచన చేస్తూ వేతన జీవుల నడ్డి విరుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మున్ముందు పోరాటాన్ని ఉధృతం చేయవలసిన ఆవశ్యకతను నొక్కి వక్కాణించారు.పై చర్చా కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఇలియాస్ బాషా, సంగమేశ్వర రెడ్డి,ఎస్టీయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేష్ బాబు,రమణారెడ్డి, బాలగంగిరెడ్డి, రషీద్ ఖాన్,సుబ్రమణ్యం రాజు సుదాకర్ రెడ్డి,ఆదినారాయణ రెడ్డి,రాష్ట్ర కన్వీనర్ శివారెడ్డి, రవిశంకర్ రెడ్డి, గురుకుమార్,వందలాది మంది %ాుఖ% కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పర్యాటకులపై ఉగ్రదాడి పిరికిపందల చర్య

## బ్రహ్మంగారిమఠం అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన

**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం లో నిన్న జరిగిన ఉగ్రవాద దాడిని పిరికిపంద చర్య అని, అత్యంత హేయమైన, క్రూరమైన దాడికి పాల్పడిన ముష్కరులను కఠినంగా శిక్షించాలని గురువారం రాత్రి బ్రహ్మంగారిమఠం అంబేద్కర్ విగ్రహం నందు హంతక ముఠాల తుపాకి గుండ్లకు బలైన వారికి ప్రగాఢ సంతాపాన్ని ,వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్, ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు ఎర్రంపల్లి జ్ఞానేశ్వరరావు, నారాయణ లు మాట్లాడుతూ... అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి చేయడాన్ని



సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని ఆయన తెలిపారు .ప్రాణం విలువ తెలియని కిరాతక హంతకుల దుష్ట చర్యలను సమస్త సమాజం ఖండించాలని పిలుపు నిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేతగానితనం కారణంగానే ఉగ్ర దాడులు జరుగుతున్నాయని ఆక్షేపించారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, చలపతి, సగిలి రవి, %మీ్రా% మండల అధ్యక్షులు సుభాస్, ఆంథోనీ, రవి ఎస్ఎఫ్ఐ నాయకులు దేవా, ప్రదీప్ అరవింద్ పాల్గొన్నారు.

# కార్డన్ అండ్ సెర్చ్ లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

## రెండు రోజుల్లో మొత్తం 108 ద్విచక్ర వాహనాలు, 6 ఆటోలు స్వాధీనం



**కడప క్రైం - మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం తెల్లవారుఝామున జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. తనిఖీల్లో రికార్డులు లేని 51 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు వాహనం స్వాధీనం చేసుకున్నారు. బుధ, గురువారాల్లో నిర్వహించిన కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ లలో రికార్డులు లేని మొత్తం 108 ద్విచక్ర వాహనాలు, 6 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాత నేరస్థులు, అనుమానితుల ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి, అనుమానితుల సమాచారాన్ని డయల్ 100 ద్వారా పోలీస్ శాఖకు సమాచారం అందించాలని సూచించారు. జమ్మలమడుగు సబ్ డివిజన్ పరిధిలోని ముద్దనూరు పి.ఎస్ పరిధిలోని ఎల్.ఎం కాంపౌండ్, ఎస్.వి గిరి కాలనీలో నిర్వహించిన కార్డన్ అండ్ సర్చ్ లో రికార్డులు లేని 34 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ముద్దనూరు సి.ఐ కె.దస్తగిరి, ఎర్రగుంట్ల సి.ఐ పి.నరేష్ బాబు, కొండాపురం సి.ఐ ఎస్.మహమ్మద్ రఫీ, సిబ్బంది పాల్గొన్నారు.

**కడప సబ్ డివిజన్ పరిధిలో..**

కడప టూ టౌన్ పి.ఎస్ పరిధిలోని బిస్మిల్లా నగర్ లో నిర్వహించిన కార్డన్ అండ్ సర్చ్ లో 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కడప టూ టౌన్ సి.ఐ బి.నాగార్జున, ఎస్.ఐ లు హుస్సేన్, సిద్దయ్య, చిన్నచౌక్ ఎస్.ఐ రాజరాజేశ్వర రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. పెండ్లిమర్రి పి.ఎస్ పరిధిలోని నందిమండలం గ్రామంలో నిర్వహించిన కార్డన్ అండ్ సర్చ్ లో రికార్డులు లేని 6 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, వల్లూరు పరిధిలోని తోళ్లగంగన పల్లి గ్రామంలో 3 ద్విచక్ర వాహనాలు 2 ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. కడప రూరల్ సి.ఐ సి.దొర, ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా మైదుకూరు సబ్ డివిజన్ పరిధిలోని ఖాజీపేట పి.ఎస్ పరిధిలోని నాగసానిపల్లి లో రికార్డులు లేని 7 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. మైదుకూరు రూరల్ సి.ఐ జె.శివశంకర్, ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు. పులివెందుల సబ్ డివిజన్ పరిధిలో పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నగరిగుట్టలో పోలీసు, ఎక్సయిజ్ అధికారులు, సిబ్బంది సంయుక్తంగా కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. తనిఖీల్లో ఏ.ఈ.ఎస్ బి.వినోద్ కుమార్ నాయక్, పులివెందుల అర్బన్ ఎస్.ఐ నారాయణ, పోలీస్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



# పులివెందుల లో హిందూ ఐక్యవేదిక భారీ ర్యాలీ

## ఉగ్రవాదుల దాడుల నశించాలి

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** జమ్ము కాశ్మీర్లోని పహల్గామ్ లో అమాయక టూరిస్టులపై జరిగిన ఉగ్రవాదుల దాడుల నశించాలని దేశంలో తీవ్రవాదం లేకుండా చేయాలని పులివెందుల లో హిందూ ఐక్యవేదిక భారీ ర్యాలీ నిర్వహించారు పట్టణంలోని పాత ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో వైయస్సార్ విగ్రహం వద్ద నుంచి హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం హిందూ ఐక్యవేదిక సభ్యులు మాట్లాడుతూ ఉగ్రవాద దాడులు నశించాలని కోరారు. పహల్గంలో అమాయకులైనా టూరిస్టులపై జరిగిన దాడిని ఖండించారు. ఉగ్రవాదులు దాడుల్లో పిరికిపంద చర్య అని మండి పడ్డారు. ఇది హేయమైన చర్యనీ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. విహారయాత్రకు వచ్చిన వారిపై తుపాకులతో దాడి చేసి 27 మంది పర్యాటకులు మృతి చందారని అన్నారు. ఈ దాడి పట్ల తీవ్ర బాధను వ్యక్తం చేశారు. పెదాడులో గాయపడినవారు త్వరగా కోలుకోవాలని మృతి చెందిన వారికి నివాళులు అర్పించారు. పహల్గామ్‌లో జరిగిన ఈ దాడి తీవ్రంగా కలిచి వేసిందన్నారు. సైనిక దుస్తుల్లో వచ్చిన ఏడుగురు ఉగ్రవాదులు పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరుపరారని ఈ చర్యను దుర్మార్గమైన ఘటనని అన్నారు. ఆత్మీయు



లను కోల్పోయిన వారికి పులివెందుల ఐక్యవేదిక తరఫున సానుభూతి తెలుపుతున్నామన్నారు. అనంతరం వైయస్సార్ విగ్రహం నుండి పటంలోని పురవీధుల గుండా హిందూ ఐక్యవేదిక క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకీ జై, వందేమాతరం ఉగ్రవాదం నశించాలంటూ నినాదాలతో పులివెందుల హిందూ ఐక్యవేదిక వారు పాల్గొన్నారు.

# టి.టి.డి కల్యాణ మండపాన్ని తెరిపించండి

## భా.జ.పా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఐదు మండలాలకు కూడలిగా ఉన్న వేంపల్లి పట్టణంలో ఉన్న టి.టి.డి కల్యాణ మండపాన్ని తెరిపించాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు %ు్రా% రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషన్ రెడ్డితో కలసి తిరుపతిలో టీటీడీ పాలక మండలి సభ్యులు భానుప్రకాష్ రెడ్డి ని కలసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ 1998లో వేంపల్లిలో పేద ప్రజల వివాహాది శుభాకార్యాలు నిర్వహించుకునేందుకు వీలుగా టీటీడీ వారి నిధులతో కల్యాణమండపాన్ని నిర్మించారాని చెప్పారు. ఐతే గత వైకాపా ప్రభుత్వం 2020 నుండి పునర్నిర్మాణం పేరుతో పనులు ప్రారంభించి ఇంతవరకు 90 శాతం పనులు పూర్తి చేసారని తెలిపారు. మిగిలిన 10శాతం పనులకు నిధులు కేటాయించి కల్యాణమండపాన్ని ప్రారంభించేలా చూడాలని కోరినట్లు తెలిపారు. అంతే కాకుండా గండి క్షేత్రానికి సంబందించి టీటీడీ వారి అదీనం లో ఉన్న ఒక కేజీ 171గ్రాముల బంగారం మరియు 65కేజిల వెండి ని ఇప్పించాలని కోరినట్లు తెలిపారు.అలాగే



గండి క్షేత్రం ల్ స్వామి వారి ప్రసాదం తయారు చేయుటకు లడ్డు పోటుకు కావాల్సిన నిధులు మంజూరు చేయించాలిసింది గా కోరగా త్వరలో జరిగే పాలక మండలి సమావేశంలో చర్చించి కల్యాణమండపం ప్రారంభంతో పాటు గండికి రావాల్సినవన్నీ వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మునగల చంద్ర, దశరధ, రవి తదితరులు పాల్గొన్నారు.